ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
HYDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published from the Capital

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—73136

[illegible] బి.లాల్ చంద్ అండ్ కంపెనీ
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం *

113632

బెంగాల్ ల్యాంప్స్
జె.వ్య. పరశురామ్ & కో.
హైదరాబాద్-A.P.

సంపుటి: 16 సంచిక 121 * సికింద్రాబాద్ 2-2-1976 సోమవారం * 6 పేజీలు 25 పైసలు

కాంగ్రెస్ విధానాలకు కట్టుబడి ఉండేవారికి మాత్రమే పార్టీలో ప్రవేశానుమతి

విచక్షణా రహితంగా అందరికీ సభ్యత్వం ఇవ్వడం తగదని బారువా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

మర బూటు

మాస్కో, ఫిబ్రవరి 1 (టాస్)

[illegible]

పిల్లలకు సరైన శిక్షణ అవసరమని రాష్ట్రపతి సూచన

కలకత్తా, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

స్పెయిన్‌లో ప్రదర్శనలు

[illegible]

దేశ సుస్థిరత, ప్రజాస్వామ్యం మనుగడకు సాంఘిక ఆర్థిక మార్పుల ఆవశ్యకత

అభినందన సమావేశంలో ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి వి. బి. రాజు హితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 1

[illegible]

(మిగతా 6వ పేజీలో)

వ్యాయామ శిక్షణ ప్రాధాన్యతపై గవర్నర్ ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 1

[illegible]

ఢిల్లీలో హితేంద్ర దేశాయ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

[illegible]

ఉక్కు రేకుల పరిశ్రమ

గౌహతి, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

గ్రామాలలో పారిశ్రామిక వాడల ఏర్పాటుకు కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 1

[illegible]

సహకార రంగంలో వాడకం వస్తువుల ఉత్పత్తికి పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

ఖండసారి చక్కెరపై ఎక్సైజ్ సుంకంలో మార్పులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

జాతీయస్థాయిలో అధికారభాషా సదస్సు ఏర్పాటు: వావిలాల సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

రాజీనామాలపై మార్క్సిస్టుల ఖండన

[illegible]

ఉన్ని బోర్డు నెలకొల్పనున్నట్టు మంత్రి కేశవులు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 1

[illegible]

(మిగతా 2వ పేజీలో)

వాహనాల తనిఖీ

[illegible]

వాతావరణం

[illegible]

మధ్యప్రదేశ్‌లో ప్రపంచంలోకెల్లా మందమైన బొగ్గుపొరలు

రాంచీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

తమిళనాడులో పాలనావ్యవహారాలు గవర్నర్ సలహాదారులకు అప్పగింత

శాంతిభద్రతల రక్షణపై కలెక్టర్లకు ఆదేశాలు

మద్రాసు, ఫిబ్రవరి 1 (సమాచార్)

[illegible]

మద్రాసులో హోం గార్డులకు పిలుపు

మద్రాసు, ఫిబ్రవరి 1

[illegible]

సహకార సబ్‌రిజిస్ట్రార్ [illegible]

హైదరాబాద్, ఫిబ్రవరి 1

[illegible]

బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులకై సూచనలు

కేంద్రమంత్రి టి. ఎ. పాయ్ పలుకు

మద్రాస్, ఫిబ్రవరి 1 (సమాచార్)

బ్యాంకింగ్ వ్యవస్థను ఎన్నడూ సమర్థవంతంగా, తక్కువ వ్యయంతో పనిచేసేందుకు వీలయ్యే విధంగా చేయడానికి కావలసిన సంబంధంగా ఏట్టి మార్పులు చేయాలో సూచించవలసినదిగా బ్యాంకింగ్ వర్గాలను కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు కోరారు.

ఇక్కడ బ్యాంకర్ల క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన రిజర్వుబ్యాంకు నిబంధనలలోను బ్యాంకింగ్ విధానాలలోను ఎక్కువ బ్యాంకులు అవసరమైనా బ్యాంకర్లు తగ్గించే ప్రతిపాదనలను రూపొందింప వచ్చునని ఆయన అన్నారు.

రిజర్వుబ్యాంకు నిబంధనలలో ఏవైనా అవరోధాలుంటే బ్యాంకింగ్ అభివృద్ధికి భిన్నంగాను ఉన్నాయని బ్యాంకులు తలిస్తే ఆ నిబంధనలను విధానాలను సవరించవలసినదిగా వారు కోరవచ్చునని శ్రీ పాయ్ సూచించారు.

జాతీయ బ్యాంకులు కొత్త వ్యక్తిత్వంతో వ్యవహరించాలని తమ ఖాతాదార్లపట్ల సేవాభావంతో వ్యవహరించాలని గ్రామీణ క్షేత్ర జనానికి సహాయపడగలిగేలా బ్యాంకుల జాతీయకరణ ఫలితాలు అందేలా చేయాలని కేంద్రమంత్రి పాయ్ అభిలషించారు. బ్యాంకులు పార్టీల పేరిట ఋణాలు ఇవ్వవచ్చునని, న్యాయమైన కారణాలు ఉంటేనే ఋణాలు ఇవ్వాలని లేదని, బ్యాంకులు ఈవైఖరిని మానాలని ఆయన అన్నారు.

"బ్యాంకులు ఋణవిషయంలో వ్యాపార దృక్పథంతోనే వ్యవహరించాలి: కావని ఎవరూ అనరు. అతి కొద్దిమందికి మాత్రమే ఋణాలు ఇవ్వడంతో జనాభాలోని అధికభాగం బ్యాంకులవల్ల ప్రయోజనాన్ని పొందలేక పోతున్నారు," అని పాయ్ పేర్కొన్నారు.

చేనేతవస్త్రాల రిబేటు పొడిగింపునకు హైకో అధ్యక్షుని హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

చేనేత వస్త్రాలపై 20 శాతం రిబేటును ఫిబ్రవరి మాసాంతంవరకు పొడిగించినందుకు హైకో(ఆప్టెక్స్) అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. ఈ సదవకాశాన్ని పెద్దఎత్తున వినియోగ పరచుకోవలసిందని ఆయన వినియోగదారులను సూచించారు.

యువజనోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

యువమైత్రీ సంఘం ఫిబ్రవరి 6,7 తేదీలలో యువజనోత్సవాలు జరుపుతుంది. ఈ సందర్భంలో వ్యాసరచన, వక్తృత్వం, సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో వివిధ కళాశాలలు క్లబ్‌లు పాల్గొంటాయి.

"నేటి నాగరికత మానవుని సంస్కారయుతునిగా చేసినదా" అనే విషయంపై వ్యాసరచన పోటీ 'యువజనులు - వరకట్నం' అనే విషయంపై వక్తృత్వ పోటీ ఫిబ్రవరి 6న జరుగుతాయి. 7వతేదీన పాటల పోటీ జానపదనృత్యం, ఏకపాత్రాభినయం, గిటార్ పోటీలు జరుగుతాయి.

గంగిశెట్టి మృతిపట్ల కౌన్సిల్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

విధాన పరిషత్తులో నేడు మాజీసభ్యుడు శ్రీ సి.హెచ్. గంగిశెట్టి మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సంతాపతీర్మానం ప్రవేశపెట్టారు. సభ రెండు నిముషాలపాటు మౌనం పాటించింది. శ్రీ సి.వి.కె. రావు (స్వతంత్ర), శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (కాంగ్రెస్), శ్రీమతి కె.ఈశ్వరీబాయి (రిపబ్లికన్), శ్రీ గంట్లాన సూర్యనారాయణ (కాంగ్రెస్) ప్రభృతులు గంగిశెట్టి గురించి మాట్లాడారు. స్పీకర్ శ్రీ ఒ.డి. దశరథ రామరెడ్డికూడా సంతాపం ప్రకటించారు.

స్వతంత్ర కమ్యూనిస్టు వ్యవస్థ మనగలదని టిటో ఆశాభావం

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 1 (ఎ.పి.)

తాను నిర్మించిన "స్వతంత్ర కమ్యూనిస్టు వ్యవస్థ" తన అనంతరం కూడా యథాతథంగా మనగలదన్న ప్రగాఢ విశ్వాసాన్ని యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో వ్యక్తపరిచారు. కొంతమంది పార్టీ సభ్యులలో చెప్పుకోదగినంత క్రమశిక్షణ లేకపోయినప్పటికి ఇదిసాధ్యమని ఆయన అన్నారు.

మార్షల్ టిటోకి వచ్చే మే నెల నాటికి 84 సంవత్సరాలు నిండుతాయి. దాదాపు జనకోళ్ల అనే మహిళా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో టిటో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తన తదనంతరం యుగోస్లావ్ నాయకత్వం భవిష్యత్ ఏమిటని అడగగా "మేము సమర్థవంతమైన, ఉమ్మడిగా సమష్టి నాయకత్వాన్ని ఏర్పాటు చేశాము. [illegible]

కేశవులు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

లలో నెలకొల్పే మిల్లులలో స్వదేశీయంత్రాలను అమర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కేంద్రపారిశ్రామికాభివృద్ధిశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. శర్మ ఈ మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ అన్ని పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే పథకాలన్నిటికీ కేంద్రం ఉదారంగా సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గొంగళ్లనేసే కార్మికులకు నెలకు 30రూపాయల కంటె ఎక్కువ రాని విషయంపట్ల ఆయన ఆందోళన ప్రకటించారు.

30 మంది విద్యార్థుల అస్వస్థత

బరోడా, ఫిబ్రవరి 1

విషాహారం తిన్న 30 మంది విద్యార్థులను నేడు ఆసుపత్రిలో చేర్చారు. వారు కోలుకొంటున్నారు.

వాడపాలెంవద్ద లైట్‌హౌజ్ ఏర్పాటుకు అంచనాలుసిద్ధం

కేంద్రమంత్రి ఢిల్లాన్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

నెల్లూరుజిల్లాలోని దుగరాజపట్నానికి సమీపాన ఉన్న అర్మాగాం (వాడపాలెం) వద్ద లైట్‌హౌజ్ నిర్మాణానికి అవసరమైన అంచనాలు సిద్ధంచేసినట్లు కేంద్ర నౌకాయాన, రవాణాశాఖలమంత్రి శ్రీ జి.ఎస్. ఢిల్లాన్ కాంగ్రెసుసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డికి వ్రాసిన ఒక లేఖలో తెలిపారు.

లోక్‌పక్ష ఆరోపణపై పటేల్ ఖండన

గాంధీనగర్, ఫిబ్రవరి 1 (సమాచార్)

కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష పార్టీ ఇచ్చిన నోటీసుల విషయంలో తాను ఏమీ కుంభకోణం చేయలేదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కె. ఎం. ఎల్. పి. ఉపాధ్యక్షుడు శ్రీ ఇబాదీస్ సింహాజీ థారియా ఈ మేరకు చేసిన ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

ఇండోర్ ఫ్యాక్టరీలో ప్రేలుడు: ఉద్యోగి మృతి

ఇండోర్, ఫిబ్రవరి 1 (సమాచార్)

ఇండోర్‌లోని ఒక రసాయనశాల ఫ్యాక్టరీలో నేటి తెల్లవారుజామున సంభవించిన ప్రేలుడు సంఘటనలో ఒక ఉద్యోగి మరణించాడు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్పించారు. ప్రేలుడు సంఘటనలో ఫ్యాక్టరీ భవనం ఒకటి ధ్వంసమైనది.

ప్రేలుడువల్ల దాదాపు పదిహేనులక్షల రూపాయల మేర ఆస్తి ధ్వంసమైనదని పోలీసులు చెప్పారు.

రాబోయే తరాలను తీర్చిదిద్దడంలో స్త్రీల బాధ్యత

పోప్‌పాల్ హెచ్చరిక

వాటికన్‌నగరం, ఫిబ్రవరి 1 (సమాచార్)

స్త్రీలు స్త్రీ స్వాతంత్ర్యం కోసం చేస్తున్న పోరాటం ఉద్యమాలవల్ల విషయం మరువరాదనీ, రాబోయే తరాలవారిని తీర్చిదిద్దడంలో తల్లులకున్న బాధ్యతను మహిళలు మరువరాదని పోప్‌పాల్ నేడు హెచ్చరించారు.

మగవారితోబాటు తమ ఇంటిపనుల నిర్వహణలో మరింత శ్రద్ధవహించాలని పోప్‌పాల్ విజ్ఞప్తి చేశారు.

బీహార్ పాతకాంగ్రెస్ వర్గం విలీన నిర్ణయం

పాట్నా, ఫిబ్రవరి 1 (సమాచార్)

బీహార్ పాత కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఒక వర్గం నిన్న సమావేశమై కాంగ్రెస్‌తో విలీనమవడానికి తీర్మానించినట్టు మాజీ శాసనసభ్యుడు శ్రీ కుమార్ గంగాప్రసాద్ [illegible]

తమిళనాడు ప్రగతికి అనువైన పరిణామం

సి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 1 (సమాచార్)

తమిళనాడులో డి. ఎమ్. కె. ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతిపాలన విధించడం తమిళనాడు ప్రగతి సాధనకు అనువైన పరిణామం అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

డి.ఎమ్.కె. ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడానికి ఎంతగానో కృషి అవసరం అవుతుంది అన్నారాయన.

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి డి.ఎమ్.కె. ప్రభుత్వం ఎంతగానో కృషి చేయగల అవకాశం ఉండగా పాలనా వ్యవహారాలలో అడుగడుగునా డి.ఎమ్.కె. పార్టీవారు జోక్యం కల్పించుకొని అభివృద్ధికి అవకాశం లేకుండా చేశారని ఆయన విమర్శించారు.

మద్రాసు నగరం అభివృద్ధి పనులకు 2 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

మద్రాసు నగరం అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై కేంద్ర ప్రభుత్వం నేడు తమిళనాడుకు 2 కోట్ల రూపాయల ఋణం మంజూరు చేసింది.

గత సంవత్సరం డిసెంబరులో మద్రాసులో జరిగిన సమావేశం మద్రాసు నగరం అభివృద్ధికి 8 కోట్లు అవసరమని సూచించిన వ్యక్తాన్ని కేంద్రం ఈ మొత్తాన్ని నేడు మంజూరు చేసింది.

మొత్తం ఖర్చులో కేంద్రం 2 కోట్ల 65 లక్షలు భరిస్తుంది. మిగతా ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

భీమారంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 1

చెన్నూరు తాలూకా భీమారం గ్రామంలో ఇటీవల నిర్వహించిన ఉచిత నేత్రచికిత్సా శిబిరంలో డాక్టర్ శివారెడ్డి 288 మందికి కంటి ఆపరేషను చేశారు. 1400 మందికి నేత్రపరీక్షలు జరిపారు. శ్రీ ఎస్. వి. రాజిరెడ్డి శిబిర నిర్వహణ ఖర్చులు భరించి ఉచితభోజనవసతిసౌకర్యాలు కల్పించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు ఉపాధ్యక్షుడు శ్రీ బి. జగన్నాధరావు ఆరేపల్లి గ్రామసర్పంచ్ శ్రీ సి. పాపిరెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ సుల్తాన్ శిబిరనిర్వహణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. భీమారం యువజనసంఘం వాలంటీర్లు ఈ శిబిరనిర్వహణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

శిబిరం ముగింపురోజు సభకు రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు ఉస్మానియావిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి నరసింహారెడ్డి ప్రభృతులు హాజరైనారు.

మాచ్‌ఖండ్‌లో పూడికతీసే ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

మాచ్‌ఖండ్ రిజర్వాయరులో ఒండ్రు మన్ను తీసే ప్రతిపాదనలను రూపొందించడానికి ఒరిస్సా- ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఇంజనీర్లతో కూడుకొన్న ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేశారు.

విధాన పరిషత్తులో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జె. రామారావ్ ఈ సమాచారాన్ని తెలిపారు. మాచ్‌ఖండ్ జాయింట్ కంట్రోలుబోర్డు సమావేశం 1960 తర్వాత 1975లో జరిగిందని. ఈ బోర్డు సమావేశాలు తరచుగా జరిపి మాచ్‌ఖండ్ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు సమస్యలను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించడానికి నిర్ణయించారని మంత్రి తెలిపారు.

పంచాంగం

సోమవారం-ఫిబ్రవరి 2

స్వస్తిశ్రీ చాంద్రమానరాక్షసనామ సంవత్సర మాఘ శుక్ల విదియ మధ్యాహ్నం గం. 2.15నిుల వరకు. తదుపరి తదియ శతభిషం, రాత్రి గం. 3.50 నిుల వరకు తర్వాత పూర్వాభాద్ర వర్జ్యం ఉదయం గం. 9.30 నిుల నుండి గం. 11-15 నిుల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయం కొత్త వ్యాపారముల్ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్నం సాయంత్రం వస్తువులు క్రీడారంగ సంబంధ విషయములకూ వినోదరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థాయిలు, పెద్ద ధరహెచ్చును, నూనెలు, నూనె గింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

10 వేల ఏళ్లనాటి ఫ్యాక్టరీ

పూనా, ఫిబ్రవరి 1 (సమాచార్)

నాందేడ్ జిల్లాలోని ఖోకర్ సమీపంలో సుమారు 10 వేల సంవత్సరాల క్రితం కాలానికి చెందిన ఫ్యాక్టరీ అవశేషాలు కానవచ్చినట్లు పూనాలోని దక్కన్ పురావస్తు పరిశోధన కేంద్రానికి చెందిన ఆరుగురు సభ్యుల నిపుణుల పరిశోధక బృందం తెలియజేసింది.

ఆ ఫ్యాక్టరీకి అవసరమైన సాధనాలు రాతితోనే చేసి ఉన్నాయని. అయితే అవి చాలా నునుపుగా తయారుచేయబడి ఉన్నాయనీ ఆ బృందం తెలియజేసింది.

చరిత్ర పూర్వకాలంనాటి విషయాల పరిశోధనశాఖ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.వి. జోషి భూగర్భ పరిశోధకుడు డాక్టర్ ఎస్.ఎన్. రాజగురు, పురావస్తు పరిశోధక రసాయన శాస్త్రజ్ఞుడు డాక్టర్ జి.జి. ముజుందార్, భూగర్భ పరిణామ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్. నస్రు, రాతియుగ వస్తువు పరిశోధక నిపుణుడు డాక్టర్ జి.ఎల్. బాదమ్ రాతియుగంనాటి జంతు అవశేషాల పరిశోధకుడు శ్రీ ఎమ్. డి. కజాలే ఈ పరిశోధక బృందంలో ఉన్నారు.

ఈ బృందం పరిశోధన ముఖ్యంగా పైఠన్ (ఔరంగాబాద్) అంబాజోగయ్ (బీడ్) గంగాపూర్ (ఉస్మానాబాద్) గంగాఖేడ్ (పర్భని) నాందేడ్ జిల్లాల్లో కొనసాగినట్టు వారు తెలియజేశారు.

ఈ ప్రాంతాలలో కొండలపైన గల దేవాలయాలవద్ద, గోదావరినదీ ప్రాంతాలలో ఆనాటి ఏనుగులు, పశువుల కళేబరాలు నల్లబడిపోయి ఉన్న వివిధ ధాన్యాల గింజలు కూడా లభించినట్లు ఈ బృందం తెలియజేసింది.

తారాపూర్‌లో అణుశక్తి నష్టం వల్ల విద్యుద్ధార్మికశక్తి వ్యాప్తి

అమెరికన్ సెనేట్ కమిషన్‌లో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి "లీకేజ్" సంభవించి ఎన్నడోలేని తీవ్రప్రాంతం పొడుగునా విద్యుద్ధార్మికశక్తి వ్యాపించిందని, ఈ కారణంగా ఆప్రాంతంలోని చేపలుతినే జనాభా ఆరోగ్యానికి నష్టం వాటిల్లినదని అమెరికా సెనెట్ కమిటీ సమావేశంలో డెమొక్రాట్ సెనెటర్ అలాన్ క్రాన్‌స్టన్ మొన్న చెప్పారు.

మహారాష్ట్రలోని తారాపూర్ అణుశక్తి కేంద్రాన్ని అమెరికా అణుశక్తి కమిషన్ అధికారి ఒకరు 1972లో సందర్శించారు. ఆయన తయారుచేసిన నివేదిక ఆధారంగా సెనెటర్ క్రాన్‌స్టన్ పైవిషయాన్ని చెప్పారు.

ఈవిషయంపై బొంబాయిలోని భారత అణుశక్తి సంస్థ చైర్మన్ శ్రీ హెచ్. ఎన్. సేత్నా వ్యాఖ్యానిస్తూ 1972 తర్వాత అనేక మంది నిపుణులు తారాపూర్ కేంద్రాన్ని సందర్శించారని అమెరికా నిపుణుడు అటువంటి నివేదిక తయారు చేసినట్లుగాని, అందులో పై విషయాన్ని పొందుపర్చినట్లుగాని తనకు తెలియదని ఆయన అన్నారు.

అణుశక్తి కేంద్రాలున్న ప్రాంతాలపై స్వల్పమాత్రం విద్యుద్ధార్మికశక్తి ప్రభావముండడం సహజమని, అయితే తారాపూర్ కేంద్రం చుట్టూ 30 మైళ్లలోపు ప్రాంతంలో వాతావరణ ప్రభావాలను నిత్యం కనిపెట్టి ఉంచేందుకు ఒక ప్రయోగశాల అక్కడ కలదని ఈ ప్రయోగశాల, ఆ ప్రాంతంలోని నీరు, చేపలు, కూరగాయలువంటివి విద్యుద్ధార్మికశక్తి ప్రభావంవల్ల కలుషితం కాకుండా అత్యంత జాగ్రత్త తీసుకుంటూ ఉంటుందని శ్రీ షా చెప్పారు.

పాలకంపాడు ఆలయం చోరీ సొత్తు తిరిగి స్వాధీనం

విజయవాడ, ఫిబ్రవరి 1 (సమాచార్)

తాడేపల్లి సమీపంలోని పాలకంపాడు గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వరాలయం నుండి అపహరింపబడిన కాంస్య విగ్రహాలు, ఇతర సొత్తును నిన్న తాడేపల్లి పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సొత్తు మొత్తం విలువ మూడువేల రూపాయలు ఉండగలదని అంటున్నారు. ఈ సందర్భంగా ఒక వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నారు.

మార్కాపురం తంతితపాలా ఉద్యోగులసంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

మార్కాపురం, ఫిబ్రవరి 1

అఖిలభారత తంతితపాలా సిబ్బంది మూడవ తరగతి ఉద్యోగుల సంఘం మార్కాపురం శాఖ ఎన్నికలు ఇటీవల ఒంగోలులో జరిగినవి. సంఘం అధ్యక్షునిగా శ్రీ కె.వి. సుబ్బయ్య కార్యదర్శిగా శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు

మంత్రులపర్యటనలు

కె. వి. కేశవులు

చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఫిబ్రవరి 2న హైదరాబాదు నుంచి సిరుపూర్ కాగజ్‌నగర్ వెళ్తారు. మందమర్రిని దర్శించిన తరువాత ఆయన ఫిబ్రవరి 3న రాజధానికి తిరిగి వస్తారు.

గవర్నరు పర్యటన

గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఫిబ్రవరి 3న హైదరాబాదు నుంచి కారులో బయలుదేరి శ్రీశైలం వెళ్తారు. శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును దర్శిస్తారు. తరువాత అక్కడి అధికారులతో ఆ ప్రాజెక్టును గురించి చర్చలు జరుపుతారు. మరునాటిరోజు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. మహబూబ్‌నగర్ సందర్శించిన తరువాత గవర్నరు అదేరోజు సాయంత్రం రాజధానికి తిరిగివస్తారు.

శంకర్‌దయాళ్‌శర్మ నేడు నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 1

కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ ఫిబ్రవరి 2న తిరుపతి నుంచి హైదరాబాదు వచ్చి అదే రోజు ఢిల్లీ వెళ్తారు.

క్రీడాభూమి

విశాఖలో స్టేడియం నిర్మాణానికి క్రీడా మండలి నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1

విశాఖపట్టణం జిల్లాలో క్రీడాకార్యక్రమాలను ప్రోత్సహించేందుకు వీలుగా విశాఖపట్టణంలో ఒక స్పోర్ట్స్ స్టేడియం ఈతకొలను నిర్మించాలని క్రీడామండలి ఇటీవల ఒక సమావేశంలో నిర్ణయించినది. సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ కె.ఎం. అహ్మద్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర క్రీడామండలి ఉపాధ్యక్షుడు అడ్మిరల్ ఆర్.డి.కె. కటారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. స్టేడియం నిర్మాణానికి మున్సిపాలిటీ తోడ్పడుతుందని మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీ అర్జా చెప్పారు. క్రీడా మండలి కార్యదర్శి శ్రీ ఎన్. కేశవరావు నివేదిక చదివారు.

* * *

డ్యునెడిన్‌లో 304 పరుగులకు ఇండియా డిక్లేర్

ఆక్లాండ్, ఫిబ్రవరి 1 (ఎ. పి.)

న్యూజిలాండ్‌లోని డ్యునెడిన్‌లో భారత ఒటాగో జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో నేడు ఆట రెండవరోజున భారత జట్టు తన మొదటి ఇన్నింగ్సు స్కోరును ఐదు వికెట్లకు 304 పరుగులవద్ద డిక్లేరు చేసింది. ఆ తరువాత ఆటముగిసే సమయానికి ఒటాగో జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసినది. నేడు వెంకటరాఘవన్, బేడి ప్రసన్నస్వామిలో అత్యద్భుతమైన స్పిన్ బౌలింగ్ ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. వెంకటరాఘవన్ ఐదు వికెట్లు, బేడి మూడు వికెట్లు తీసుకొన్నారు.

* * *

నవరత్నకర్‌తో క్రీడామండలి అధ్యక్షుని చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ నేడు గవర్నరు శ్రీ సుఖాడియాను కలుసుకొని, మండలి కార్యకలాపాలగురించి ఆయనకు తెలియచెప్పారు.

* * *

మహిళల క్రికెట్ రెండవ టెస్ట్ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

భారత-న్యూజిలాండ్ మహిళల క్రికెట్ రెండవ టెస్ట్ పోటీ నేడు ప్రారంభమయినది. తరువాత 40 నిముషాలు మాత్రమే ఆట జరిగింది. న్యూజిలాండ్ జట్టు 14 పరుగులు మాత్రమే చేసింది. శార్వరా వెన్నెట్టి, వెనీస్ జెల్లి బ్యాటింగ్ లో ఉన్నారు.

* * *

బిలియర్డ్స్ సెమీఫైనల్‌లో కృష్ణారావు ఓటమి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

నేషనల్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్ లీగ్ పోటీలలో నేడు ఆర్. కృష్ణారావును శ్యామ్ ష్రాఫ్ ఓడించారు.

గ్రామీణుల అభ్యున్నతికి రోటరీక్లబ్బులు తోడ్పడాలని ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

రోటరీ క్లబ్బులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలపట్ల అత్యంత శ్రద్ధ వహించి గ్రామీణుల అభ్యున్నతికితోడ్పడే పథకాలను చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సూచించారు.

రోటరీక్లబ్ 815వ అంతర్జాతీయమండలం మహాసభలో నేడిక్కడ ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్గదర్శకత్వంలో దేశం వినూత్న వాతావరణాన్ని సంతరించుకున్నదని ప్రజలు సమష్టికోత్సాహంతో దేశాభివృద్ధి కృషిలో పాల్గొంటున్నారని శ్రీ వెంగళరావు అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల విజయమనేది కేవలం ప్రభుత్వ కృషి వల్లనే సాధ్యంకాదని రోటరీక్లబ్బులవంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కృషిలో ప్రముఖపాత్ర వహించాలని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణ, వరకట్న నిషేధం, పరిసరాల పరిశుభ్రతవంటి సాంఘిక ప్రయోజనం, జాతీయ ప్రాముఖ్యంగల కార్యక్రమాలకు విశేషప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఇట్టి కార్యక్రమాల అమలులో రోటరీక్లబ్బులవంటి స్వచ్ఛంద సంస్థలు విశేషంగా పాల్గొనాలని శ్రీ వెంగళరావు సూచించారు. సమాజంలో సంస్కరణల ఆవశ్యకత గురించి ఈ సంస్థలు ప్రజలకు తెలియ జెప్పాలని ఆయన అన్నారు.

రోటరీ 815వ మండలం గవర్నర్ శ్రీ రమేష్ చంద్రలాహోతి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. 815వ మండలం క్రిందగల 52 క్లబ్బులలో 2,200 మందికి పైగా సభ్యులున్నారని క్లబ్బులన్నీ వివిధ సేవలకు, విద్యార్థులకు సహాయపడుతున్నాయని శ్రీలాహోటి చెప్పారు. ముఖ్యమంత్రి చేసిన సూచనలను అమలు చేయగలమని ఆయన హామీ ఇచ్చారు. 815వ మండలం తరఫున అమెరికా వెళుతున్న ఐదుగురు సభ్యుల అధ్యయన బృందాన్ని ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. అమెరికానుండి ఇక్కడకు వచ్చిన అధ్యయన బృందాన్నికూడా ఆయన పరిచయం చేశారు.

మహాసభ కార్యదర్శి శ్రీ శేఖవత్ ఆహుతులు ముఖ్యమంత్రిని సభకు పరిచయం చేశారు. శ్రీ ఇ. కె. తారాపోర్ వందన సమర్పణ చేశారు.

గవర్నర్‌కు షెడ్యూల్డు వర్గాల సంస్థ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఇటీవల కొత్తగా ఏర్పడిన రాష్ట్ర షెడ్యూల్డు కులాల, తెగల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను సోమవారం నాడు కలిసి తమ సంస్థ ఆశయాలు లక్ష్యాలను వివరించారు.

బలహీన వర్గాల సంక్షేమానికి కృషి జరిపే భారాన్ని పూర్తిగా ప్రభుత్వంపై వేయరాదని, ప్రజలుకూడా స్వయంగా పూనుకోవాలని ప్రధాని శ్రీమతి గాంధీ ఇటీవల సంగారెడ్డి సందర్శించిన సమయంలో చేసిన సూచనకు అనుగుణంగా, వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలోని షెడ్యూల్డు వర్గాల సిబ్బందితో తాము ఈ అసోసియేషన్ స్థాపించినట్లు వారు గవర్నర్‌కు తెలియజేశారు.

షెడ్యూల్డువర్గాలకు ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లకు తిరిగి ఉత్తర్వు చేయాలనికోరుతూ ముఖ్యమంత్రికి లోగడ అందజేసినవిజ్ఞాపనపత్రాన్ని వారు గవర్నర్‌కు కూడా ఈసందర్భంగాసమర్పించారు.

గవర్నర్‌ను కలిసిన ప్రతినిధి వర్గానికి అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. రాజలింగం నాయకత్వం వహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కె. గణేశచంద్ర, సంయుక్త కార్యదర్శి శ్రీ డి. తులసీరాం, నిర్వాహక కార్యదర్శి శ్రీ కె. సారంగపాణి ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

శ్రీ రాజలింగం తర్వాత ఒక ప్రకటన చేస్తూ వచ్చేనెల ఆఖరువారంలో అసోసియేషన్ మహాసభ జరుగుతుందని, ఈ లోపల ప్రభుత్వ శాఖలలో, ఇతర కార్యాలయాల్లో పనిచేసే షెడ్యూల్డువర్గాల వారంతా అసోసియేషన్‌లో చేరాలని కోరారు.

వి. బి. రాజు హితవు

(1వ పేజీ తరువాయి)

పి.సి.సి. ప్రధాన కార్యదర్శి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ, స్వయంకృషితో ఉన్నత దశకు చేరినవ్యక్తి శ్రీ వి.బి. రాజు అని అభివర్ణించారు.

రాష్ట్ర సమైక్యత నిమిత్తం అభిప్రాయభేదాలను విస్మరించి, అందరూకలసికట్టుగా పనిచేసి సత్ఫలితాలన్ని నెలకొల్పాలని, ఈ విషయంలో తమిళనాడునుండి గుణపాఠం నేర్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్ర గృహనిర్మాణ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య మాట్లాడుతూ, శ్రీ వి. బి. రాజు దూరదృష్టిగల వ్యక్తిఅని, కార్యశూరుడని అభివర్ణించారు. రాష్ట్రంలో వివాదాలు చల్లబడి సుస్థిర పరిస్థితులు నెలకొనడంపట్ల శ్రీ రఘురామయ్య హర్షాన్ని వ్యక్తం చేశారు.

కేంద్ర పరిశ్రమలు, పౌరసరఫరాల సహాయమంత్రి శ్రీ ఎ. పి. శర్మ మాట్లాడుతూ, రాష్ట్రీకరణంగాలోను, పార్లమెంటులోనూ శ్రీ వి. బి. రాజుతో తనకుగల సన్నిహితత్వాన్ని పేర్కొన్నారు.

పునరావాస శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, విధానపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా శ్రీ వి. బి. రాజు సాధించిన లక్ష్యాలపై ప్రసంగించారు.

అంతకుముందు పి.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అతిథులకు స్వాగతం చెప్పారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు.

అఖండ స్వాగతం

శ్రీ వి. బి. రాజు నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుండి ఇక్కడకు చేరుకున్నప్పుడు విమానాశ్రయంలో ఆయనకు అఖండ స్వాగతం లభించింది. శ్రీ రాజు గౌరవార్థం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విందు ఇచ్చారు.

నగరంలో ఊరేగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

మహాత్ముని వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో మొన్న ప్రశాంతమైన ఊరేగింపు జరిగింది. సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. రామ్ నాయకత్వంలో పలువురు కార్యకర్తలు ఊరేగింపులో పాల్గొన్నారు.

నగరంలో నేడు

సాయంత్రం 4.45 నిముషములకు పబ్లిక్ గార్డెన్స్, జూబిలీహాల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవం జరుగుతుంది. చమురు, సహజ వాయువుల కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. బి. ప్రసాద్ స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారు.

వెనుకబడిన వర్గాల ప్రజలమధ్య సమైక్యత అవసరమని సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, ఫిబ్రవరి 1

వెనుకబడిన జాతులమధ్య సంఘీభావాన్ని సాధించాలని నల్గొండజిల్లా వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ కమిటీ నేత డాక్టర్ కె. శ్రీనివాసస్వామి ఆ జాతుల నాయకులకు విజ్ఞప్తి చేసారు.

మిర్యాలగూడెంలో ఇటీవల జరిగిన తాలూకా వెనుకబడిన తరగతుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా విజ్ఞప్తి చేసారు. డాక్టర్ రంగనాయకులు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ఎ. మదనాచారిని తాలూకా వెనుకబడిన తరగతుల కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.

దేవరకొండ

శ్రీశ్రీనివాసస్వామి అధ్యక్షతన దేవరకొండలో జరిగిన తాలూకా వెనుకబడిన తరగతుల సమావేశంలో టి. బుచ్చి సోమయ్య కన్వీనర్‌గా ఎన్నికైనారు. డాక్టర్ కొత్తకొండ రంగనాయకులు వందన సమర్పణ చేసారు.

హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌లో జరిగిన తాలూకా వెనుకబడిన తరగతుల సమావేశంలో శ్రీ డి. జె. వరప్రసాదరావు కన్వీనర్‌గా ఎన్నికయారు. శ్రీయుతులు వై. ఎస్. కె. మూర్తి కార్యదర్శిగా, లక్ష్మీనరసయ్య సహాయకార్యదర్శిగా, ఆకుల సత్యనారాయణ కోశాధికారిగా, రేపూరి వెంకయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీమునగాల నరసయ్య వందనసమర్పణ చేసారు.

విశాఖరేవులో రూట్‌రిలే ఇంటర్ లాకింగ్ పద్ధతి ప్రారంభం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1

విశాఖపట్టణం రేవులో నిన్న సాయంత్రం 'రూట్ రిలే ఇంటర్ లాకింగ్ సిస్టం'ను ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. మెండీస్ ప్రారంభోత్సవం చేశారు.

ఇనుప ఖనిజం ఎగుమతిలో విశాఖ రేవుకు, ఆగ్నేయ రైల్వేకు, జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థకు, లోహాలు, ఖనిజాలు ఎగుమతుల సంస్థకు మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు.

పూర్ణానంద వార్షికారాధన ఉత్సవం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 1

బోయినపల్లిలో శ్రీ శివరామదీక్షితుల మండలి ఆధ్వర్యంలో శ్రీ పూర్ణానంద అవధూత రామస్వామి రాజయోగీశ్వరుల వారి వార్షికారాధన మహోత్సవం జరిగినది. ప్రభాతసేవ, పతాకావిష్కరణ భగవద్గీతాపారాయణం గురుపూజజరిగాయి. శ్రీ డి. రామస్వామి అధ్యక్షతన మూడు సంస్కృతుల వివాహాలు జరిగాయి. శ్రీ సుబ్బాలక్ష్మణానందరావు మహారాజ్, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి శ్రీ వి. కేసరి హనుమాన్ ప్రభృతులు ప్రసంగించారు.

మహబూబ్‌నగర్ జిల్లా గ్రామాల్లో 15400 మందికి స్థలాల పంపిణీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1

మహబూబ్‌నగర్ జిల్లా పాలెం గ్రామంలో పట్టణాభివృద్ధి పథకంక్రింద 60 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన సామూహిక సేవాలయాన్ని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీ ఎ. మహేంద్రనాథ్ ప్రారంభోత్సవం చేశారు. కేదిపల్లి 42 బలహీనవర్గాల కుటుంబాలవారు 88ఎకరాల భూమిని సాగుచేసికొనడానికి వీలుకలుగుతుంది.

విధానపరిషత్ సభ్యుడు శ్రీ ఎం. రామదేవరెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షతవహించారు. ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలు పరచడానికి నాయకత్వంవహించిన శ్రీ సి. సుబ్రహ్మణ్యంను సభలో ప్రశంసించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీ వెంకట నర్సయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ 92 మందికి 118ఎకరాల భూమిని పంచి పెడుతూ పట్టాసర్టిఫికేట్లు ఇచ్చారు. నాగర్‌కర్నూల్ తాలూకాలోని ఐదుగ్రామాలకు చెందిన హరిజనులకు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ఇండ్లస్థలాల పట్టాలు పంచిపెట్టారు. నూటికి నూరుశాతం పన్నులు వసూలుచేసిన నాలుగు గ్రామాల సర్పంచులకు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ప్రశంసాపత్రాలు ఇచ్చారు. 25 శాతం సబ్సిడీ పథకంక్రింద సన్నకారు మధ్యతరగతి రైతులకు మంత్రి మహేంద్రనాథ్ 12 స్ప్రేయర్లుపంచిపెట్టారు. వెనుకబడిన తరగతులసంస్థ యూనియన్ బ్యాంక్ ఇండియాఆఫ్ ద్వారా మంజూరు చేసిన లక్షయాభైవేల రూపాయల ఋణాలను మంత్రి శ్రీ మహేంద్రనాథ్ బలహీనవర్గానికి చెందిన 55మందికి పంచిపెట్టారు.

ఆర్థిక కార్యక్రమ వినోత్సవ సందర్భంగా షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలుసంస్థలు కెనరా, పాలెంగ్రామంలోని ఇండియన్ బ్యాంకు,యూనియన్ బ్యాంకులుద్వారా మంజూరు చేసిన 4.23.500 రూపాయల ఋణాలు పంచిపెట్టారు. జిల్లాలోని నల్లవెల్లిగ్రామంలోని వెనుకబడిన తరగతుల వారికి 1540 నివేశనస్థలాలు పంచిపెట్టారు 25శాతం సబ్సిడీ పథకంక్రింద పాలెం, షాద్‌నగర్, వనపర్తి గ్రామాలలోని రైతులకు 39 స్ప్రేయర్లు పంచిపెట్టారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ హనుమంతరావు వందనసమర్పణతో సభముగిసింది.

దోమల్‌గూడ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

దోమల్‌గూడలో ప్రభుత్వోద్యోగుల రెసిడెన్షియల్ సంఘం సర్వసభ్య సమావేశం గత 18న తేదీన జరిగింది. శ్రీయుతులు కోటయ్య అధ్యక్షుడుగా, కె. నరసయ్య ఉపాధ్యక్షుడుగా, పి. కె. విలియం కార్యదర్శిగా, ఆర్. కృష్ణమాచారి సంయుక్త కార్యదర్శిగా, ఓబయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంగం—(హైదరాబాద్)
ప్రప్రథమంగా ఉదయం ఆటలు
2, 3, 4, 5 తేదీలలో
రోజూ ఉదయం 11-15గంటలకు
దీక్ష
తా: రామారావు, జమున

నేడు 73వ రోజు
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30
దాసరి నారాయణరావు
స్వర్గం నరకం
సంగం—హైదరాబాద్
శాంతిథియేటర్—మధిర
నటరాజ్—మహబూబ్‌నగర్

13వ సంయుక్త వారం

విజయశ్రీ పిక్చర్స్
ఉల్ ఝన్
(ఈస్ట్‌మన్ కలర్)
దర్శకుడు: ఆర్. జలాని
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
అశోక్‌కుమార్, సంజీవ్‌కుమార్, సులక్షణాపండిట్, పరీదాజలాల్, అరుణాఇరానీ, ఆగా, రంజిత్.
దిల్ షాద్
3-30, 6-30, 9-30.

నేడే చూడండి!
శ్రీ గౌరిమహత్యం
పద్మశ్రీ ఎన్.టి. రామారావు, శ్రీరంజని, సూర్యకాంతం, రేలంగి, ముక్కామల
దర్శకుడు: యోగానంద్
బాలాజీ
రోజూ 3 ఆటలు 2.30, 6.15, 9.30

దీపక్
13వ వారం
రోజూ ఉ. 11-15 గంటలకు
మురళీ కృష్ణ
నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, శారద.

ప్రభాత్
నేటి నుండి రోజూ ఉ. 11.30 గంటలకు
అంతస్తులు
నాగేశ్వరరావు, భానుమతి, కృష్ణకుమారి, జగ్గయ్య.

సుదర్శన్ 35 mm
2,3,4,5 తేదీలలో
రోజూ ఉ 11-15 గంటలకు
రాణీ రత్నప్రభ
తా: ఎన్.టి. రామారావు, అంజలి, గుమ్మడి, రేలంగి

వెంకటేశ మార్నింగ్ షో
2, 3, 4, 5 తేదీలలో
ఉదయం 11-30 గంటలకు
నేడే చూడండి
లవ్ ఇన్ ఆంధ్ర
[illegible]

నేడే చూడండి నేడే చూడండి
ఎన్. టి. రామారావు మరపురాని అద్భుత నటన ప్రదర్శించిన ఉత్తమ చిత్రం.
ఎన్. ఎ. టి. వారి ప్రప్రథమ చిత్రం:
పిచ్చి పుల్లయ్య
(సరిక్రొత్త కాపీ)
దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు నిర్మాత: త్రివిక్రమరావు సంగీతం: టి వి. రాజు
తా: ఎన్.టి. రామారావు, షావుకారు జానకి, కృష్ణకుమారి, గుమ్మడి
కమల్—హైదరాబాద్
రోజూ 3 ఆటలు. 2-30, 6.00, 9.30
—ఎస్ ఎస్.ఎ.వి. రిలీజ్

విజయవంతమైన 19వసంయుక్త వారం
రోజూ 3 ఆటలు. 2-30, 6 15, 9-30
వైజయంతీ మూవీస్
ఎదురులేని మనిషి
నిర్మాత సి అశ్వనీదత్... దర్శకత్వం బాపయ్య

వెంకటేశ — ఎర్రగడ్డ, హైదరాబాద్
అన్నపూర్ణ
సెలక్టు — బొలారం
భవానీ — ఖాజీపేట

మరి 13 వేల కొత్త పోస్టాఫీసులు

కేంద్రమంత్రి పహాడియా వివరణ

కాన్పూర్, ఫిబ్రవరి 1 (సమాచార్)

ఐదవ ప్రణాళికాకాలానికి దేశంలో కొత్తగా 13వేల తపాలాఫీసులు, 4500 తంతి కార్యాలయాలు, ఐదువేల పబ్లిక్ కాల్ ఆఫీసులు ప్రారంభం కానున్నవని కేంద్ర కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ జగన్నాథ పహాడియా కాన్పూర్‌లో చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పదేళ్ల పరిపాలనలో కమ్యూనికేషన్ల రంగంలో బాగా పురోగమించిందని మంత్రిచెప్పారు. 1966లో దేశంలో ఆరులక్షల టెలిఫోన్లు మాత్రమే వుండగా నేడు ఆ సంఖ్య 16 లక్షలకు చేరుకున్నదని ఆయన అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా లక్ష 25వేల టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వనున్నట్టు శ్రీ పహాడియా వెల్లడించారు.

బోయినపల్లిలో యోగాసన ప్రదర్శన

సికిందరాబాదు, ఫిబ్రవరి 1

బోయినపల్లిలోని జిల్లా పరిషత్తు హైస్కూలులో యోగాసన రత్న శ్రీ యశ్వంత్ సిన్హా ఇటీవల యోగాసనాలు ప్రదర్శించారు.

పాఠశాల పిల్లలు, విద్యార్థులు శ్రీ సిన్హాను ఉచితరీతిన సత్కరించారు.

ఆర్థిక క్లిష్టతనుండి పేద దేశాలకు రక్షణకై పథకం

మేనెలలో నైరోబి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

అంతర్జాతీయ ఆర్థిక ఒడుదుడుకుల నుండి వర్ధమాన దేశాలకు పూర్తి రక్షణ కల్పించే నిమిత్తం సమగ్రమైన దూర దృష్టి సమన్వితమైన పథకాన్నొకదాన్ని రూపొందించారు. మే నెలలో నైరోబిలో జరిగే ఐక్యరాజ్యసమితి వాణిజ్యం, అభివృద్ధి వ్యవహారాల మహాసభ నాల్గవసమావేశంలో ఈ పథకంపై కూలంకషమైన చర్చ జరుగుతుంది. వర్ధమాన దేశాల ప్రయోజనాలకు చెందిన కీలకాంశాలపై చర్చించడానికి ఈ మహాసభ సరైన వేదిక కాగలదని ఇటీవల జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అభిప్రాయపడింది. ఈ మహాసభలో 153 దేశాలకు సభ్యత్వముంది.

నైరోబి సమావేశంలో చర్చించడానికై రూపొందించిన పై సమగ్ర పథకం అంతర్జాతీయ వాణిజ్య రంగంలో పక్షపాత ధోరణులకు స్వస్తి చెప్పాలని ఉద్దేశిస్తున్నది. అదే సందర్భంలో ప్రపంచ దేశాల అభివృద్ధి సరళికి మరింతగా సానుకూలమైన రీతిలో ఉండే విధంగా అంతర్జాతీయ ఆర్థిక వాతావరణం తీర్చిదిద్దడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. నైరోబి సమావేశాలసన్నాహాలగురించి సమితి వాణిజ్యం అభివృద్ధి వ్యవహారాల మహాసభ తయారు చేసిన నివేదికలో ఈ విషయాలు వెల్లడైనాయి.

1930 ప్రాంతాలలో ప్రపంచం అత్యంత క్లిష్టమైన ఆర్థిక దిగ్బంధనం పాలబడింది. ఈ రోజు మళ్ళీ అంతటి భీకరమైన సంక్షోభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చిక్కుకొన్నది. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి మాంద్యం పెనవేసుకొని రాజ్యమేలుతున్నాయి. ఈ కారణంగా వర్ధమాన దేశాల వాణిజ్య పరిస్థితి దిగజారి పోయిందని ఈ నివేదిక పేర్కొన్నది.

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభానికి వాతావరణ పై పరిణామాలు మాత్రమే కారణం కావని మౌలికపరిస్థితిలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థా సూత్రాలను అన్వయించుకోవడంలో విఫలమొందడంవల్ల కూడా ఈ విపత్కర పరిస్థితి ఏర్పడిందని ఈ నివేదిక అభిప్రాయపడుతున్నది.

గ్రామీణ సౌభాగ్యానికి సమధికంగా కృషి

సహకార బ్యాంకులకు రాష్ట్రపతి సూచన

కలకత్తా, ఫిబ్రవరి 1 (సమాచార్)

సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా సహకార బ్యాంకులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో తమ కార్యక్రమాలను విస్తృతం చేయాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ కోరారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సహకార బ్యాంక్ స్థాపన దినోత్సవాలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. సహకార బ్యాంకులు ప్రతి రంగంలోను ప్రధానంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధిని తీసుకొని రావడానికి తోడ్పడాలని ఆర్థిక సాంఘిక మార్పులు తేవడానికి సాధనంగా ఉపకరించాలని ఆయన సూచించారు.

సహకార ఉద్యమం లక్ష్యం రైతుల సంక్షేమం వ్యవసాయాభివృద్ధి కావాలని గడచిన ఏడు దశాబ్దులుగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని మారిన పరిస్థితులకు అనుగుణంగా ఇవి దేశ ఆర్థికాభివృద్ధికి సమర్థంగా ఉపకరించాలని రాష్ట్రపతి అన్నారు.

పశ్చిమబెంగాల్ రాష్ట్రసహకారబ్యాంకు సాధించిన అభివృద్ధిపట్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు. తూర్పు మండలంలో ఇతర సహకార సంస్థలకు ఇది మార్గదర్శకం కావాలని ఆయన ఆశించారు. సహకార సంఘాలు ప్రజల సౌభాగ్యానికి దేశప్రగతికి దోహదం ఇవ్వాలని ఆయన అన్నారు.

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా లేదా? డాక్టర్ మల్లిక్, సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి.

బలహీనతకు, నరాల బలహీనతకు చిక్కుచ్చి... చికిత్స చేయబడును. మీరు సంప్రదించి [illegible] జీవితమును, [illegible] బలాన్ని పొంది దాం[illegible] జీవితాన్ని సుఖమయంచేసుకొండి: మందులు. యంత్రంతో చికిత్స చేయబడును.
మోడరన్ డిస్పెన్సరీ
వెంకటేశటాకీస్ ప్రక్క, నారాయణగూడ, చౌరస్తా హైదరాబాద్.
ఫోను: 61401.

సుదర్శన్ 70 mm
2, 3, 4, 5 తేదీలలో
రోజూ ఉదయం 11.15 గంటలకు
రాజయోగము
తా. కాంతారావు, రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, రాజశ్రీ.

నేడు 193వ రోజు
రోజూ3ఆటలు2—30,6—15,9-30


రీగల్ — ఖైరతాబాద్
కృష్ణా — సూర్యాపేట

పరిశ్రమలలో పరిశోధనకు నిధి

కేంద్రమంత్రి. గుజ్రాల్ వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 1 (సమాచార్)

పరిశ్రమల్లో పరిశోధన, అభివృద్ధివిషయాలకు సంబంధించి ఒకనిధిని ఏర్పాటు చేయడానికిగాను, దేశంలోని పరిశ్రమల వ్యాపారం లావాదేవీల సాలుసరిమొత్తం విలువపైగాని లేదా లాభార్జనపైగాని ఒక శాతం లెవీని విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ ప్రకటించారు.

పారిశ్రామిక వేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ పరిశోధన, అభివృద్ధి విషయాలలో పరిశ్రమలు చాలా చిన్నచూపు చూడడంవల్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.

మేనెలలో అలీన రాజ్యాల వార్తాసంస్థల ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1 (సమాచార్)

అలీనరాజ్యాలలోని వార్తాసంస్థల ప్రతినిధులు పరస్పర అవగాహనకు, వార్తా సంస్థల సమీకరణకు అవకాశం కలిగేటు చేయాలనే ఉద్దేశ్యంతో వచ్చే మే నెలలో ఢిల్లీలో సమావేశం కానున్నట్లు వార్తలు తెలియజేశాయి.

గత ఆగస్టులో లిమాలో జరిగిన అలీన రాజ్యాలవిదేశాంగమంత్రుల సమావేశంలో ఈసమావేశంఏర్పాటును గురించిఇండియా ప్రతిపాదించిన దృష్ట్యా వచ్చే మార్చిలో ట్యునీసియాలో ఒక గోష్ఠి కార్యక్రమాన్ని తర్వాత మే నెలలో ఢిల్లీలో మహాసభను నిర్వహించడానికి నిశ్చయించినట్లుకూడా అధికార వార్తలు తెలియజేశాయి.

బి.టెక్ సిలబస్ పరిశీలనకు నిపుణుల సంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ప్రస్తుత బి.టెక్ డిగ్రీ సిలబస్‌ను పరిశీలించడానికి, ఈ సిలబస్ ఆధునీకరణకు సిఫారసులు చేయడానికిగాను ఒక నిపుణుల సంఘాన్ని నియమించడానికి జవహర్లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి నిశ్చయించింది.

సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వి. రాజగోపాల్ అధ్యక్షతన ఈ మండలి సమావేశం నేడిక్కడ జరిగింది.

నాగోలులో రైతు మహిళలకు శిక్షణ

హయాత్‌నగర్, ఫిబ్రవరి 1

హయాత్‌నగర్ సమితిలోని నాగోలు గ్రామంలో రాజేంద్రనగర్ రైతుశిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల రెండు రోజులపాటు సమితిలోని రైతు మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. అధికదిగుబడివంగడాల సేద్యవిధానంకూరగాయల పెంపకం, పెరటితోటల పెంపకం ధాన్యరక్షణ, ఎలుకలనివారణ, పాడిపశుపోషణ, కోళ్ల పెంపకం, కుటుంబ పౌష్టికాహారం, తదితర విషయాలలో శిక్షణ ఇచ్చారు. పౌష్టికాహార జాతీయసంస్థ డాక్టర్ పర్వతరావు శ్రీమతి అమ్మాయమ్మ, బాలింతలు, చూలింతలు పిల్లల ఆహార విషయాలను వివరించారు. శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి ఎ. పక్కుబాయి, సహాయ వ్యవసాయాధికారి శ్రీమతి సాహిదా శిక్షణాకార్యక్రమాలు నిర్వహించారు.

పొలం పనులు

వరివరి నాట్లువేసినప్రాంతాలలో రైతులు నాటినవరిపైరును చీడపీడల బారినుండి కాపాడుకుంటూ ఉండాలి. పైరును పురుగులు,తెగుళ్ళబారినుండి కాపాడుకుంటేనే గాని పైరు పెరుగుదలసక్రమంగాఉండదు. దిగుబడులు సరిగ్గారావు. అందుకని వరిపైరును సాధారణంగా ఆశించే పురుగుల తెగుళ్లగురించి, వీటివల్ల పైరుకుకలిగే నష్టంగురించి, వీటినివారణ పద్ధతుల గురించి తెలుసుకొని ఆచరించడం అధిక దిగుబడులకు దోహదం చేస్తుంది. సాధారణంగా వరిపైరుకు దోమపోటువల్ల ఎక్కువగా నష్టం కలిగే ప్రమాదముంది. కాబట్టి ఈ దోమపోటునుండి పైరును కాపాడుకోవడానికి అవసరమైన చర్యలన్నీ ఇప్పుడు తీసుకోవాలి. అవి ఏమిటంటే:- ముందు జాగ్రత్త చర్యగా పైరును తరచు అంటే:- ప్రతి రెండు, మూడు రోజులకు ఒకసారి పరిశీలించి చూసుకోవటం. పైరును పరిశీలించి చూసేటప్పుడు దగ్గరగా మొక్కల మొదళ్ల వద్దపరిశీలించిచూడటం దోమ పోటును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా మొదటి దశలోనే తగిన సస్యరక్షణ మందులను చల్లి నివారించటంమందులను చల్లేటప్పుడు పైరును ప్రతి నాలుగు, ఐదు అడుగుల దూరానికి పాయలుగా తీసి మందు గానిమందు నీరు గాని మొక్కల మొదళ్ల మీద పడేటట్లుగా చల్లటం వంటి చర్యలను చేపట్టాలి.

పొగాకు పైరులో ఆకు నాణ్యత చెడకుండా వుండటానికిగాను ఈ పైరుమీద సస్యరక్షణ మందుల వాడకం విషయమై ఎక్కువశ్రద్ధ తీసుకోవాలి. ఈ పైరుమీద ఎండ్రిన్, బి. హెచ్. సి., డి. డి. టి., లిండేన్, ఆల్డ్రిన్ డయల్డ్రిన్,టాక్సాఫిన్, క్లొరిడిన్, హెప్టాక్లోర్ మందులను వాడకూడదు. పొడిరూపంలోవున్న ఏసస్య రక్షణ మందులనైనా ఈ పైరుమీద వాడకూడదు. అయితే ఎండో సల్ఫాన్, కార్బారిల్, తయోమిటాన్, డైమిథోయేట్ ఫాస్ఫామిడాన్, మిథైల్ డెమటాన్‌మందులను పొగాకు పైరుమీద సురక్షితంగా వాడవచ్చును.

నగరంలో ఒకని అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

రాజస్థాన్‌నుండి వచ్చిన ఒక వ్యక్తిని నగర పోలీసులు నిన్న అరెస్టు చేసి, అతని నుండి మద్రాసులో చోరీ చేసిన 20 వేల రూపాయల విలువ చేసే వెండి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.

నగర వార్తలు

క్షత్రియ పట్టభద్రుల సంఘం

హైదరాబాదు, ఫిబ్రవరి 1

సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్టభద్రులు ఇటీవల సమావేశంలో దిగువ పేర్కొన్న నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ యం. వెంకట్రావు అధ్యక్షుడు. శ్రీయుతులు ఎ. శంకర్, వసంత్ పూజారి ఉపాధ్యక్షుడు, శ్రీ హెచ్. వసంతరావు ముఖ్య కార్యదర్శి, శ్రీ అశోక్‌కుమార్, శ్రీ లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శులు. శ్రీ విజయకుమార్, శ్రీ యం. చక్రపాణి కోశాధికారులు.

* * *

తిరుమలనగర్ సంక్షేమ సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

తిరుమలనగర్ సంక్షేమసంఘం ఇటీవల నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

శ్రీ ఎ. వి. రామనాచారి అధ్యక్షుడు. శ్రీ దామోదరరావు ఉపాధ్యక్షుడు. శ్రీ ఎ.యస్. సంగమేశ్వరం కార్యదర్శి శ్రీ పాండురంగారెడ్డి సంయుక్తకార్యదర్శి. శ్రీ కె. వెంకటాచారి కోశాధికారి.

* * *

నవజ్యోతి కళా సమాఖ్య సాహిత్య పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

నవజ్యోతి కళా సమాఖ్య ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల మూడవ వారంలో చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో తెలుగు ఇంగ్లీషు హిందీ భాషలలో వ్యాసరచన పోటీ తెలుగు భాషలో కథానిక, గేయరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహిస్తారు. ప్రముఖ నవలా రచయిత్రులు శ్రీమతి మాదిరెడ్డి సులోచన శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ఈపోటీలలో న్యాయ నిర్ణేతలుగా ఉంటారు.

ఉత్సాహవంతులైన యువతీయువకులు పేరు. తండ్రిపేరు. వయస్సు విద్యార్హతలు వృత్తి, ఏభాషలో ఏపోటీకి పాల్గొనేది తెలుపుతూ తమ స్వంత చిరునామాగల కవరును జతపరచి దరఖాస్తును పంపాలి. ఈ నెల 14వ తేదీలోగా తమదరఖాస్తులను ఆర్. ప్రభాకర్‌యాదవ్ ఇంటినెంబరు 1-7-368 జమిస్తాన్‌పూర్ హైదరాబాద్-48 అనే చిరునామాకు పంపాలి.

ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఏప్రియల్ 16వ తేదీన రవీంద్రభారతిలో జరిగే సమాఖ్య ఐదవవార్షికోత్సవ సభలో బహుమతి ప్రదానం జరుగుతుంది.

* * *

నాందేడు—పూర్ణా మధ్య కొత్త ప్యాసింజర్ రైలు

హైదరాబాద్. ఫిబ్రవరి 1 (సమాచార్)

దక్షిణమధ్య రైల్వేలో నాందేడ్-పూర్ణా మధ్య ఫిబ్రవరి 4 నుండి కొత్తగా ఒక ప్యాసింజరు రైలును నడుపనున్నట్లు రైల్వే అధికారులు పత్రికాప్రకటనలో తెలియజేశారు.

ఈ రైలు నాందేడులో ఉదయం 8.45 గంటలకు బయలుదేరి 9.55 గంటలకు పూర్ణా చేరుతుంది. మరల రాత్రి 8.10 గంటలకు పూర్ణానుండి బయలుదేరి 9.15కు నాందేడు చేరుకుంటుంది.

* * *

సంగీత పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో శ్రీ తారకరామా కల్చరల్ అసోసియేషన్ వచ్చే నెల 14, 15 తేదీలలో సంగీత పోటీలను నిర్వహిస్తున్నది. శాస్త్రీయ (అష్టపది, సినిమా) లలిత, జానపద, సినిమా సంగీతాలలోనూ బృందగానం, యుగళ గానంలో నూ పోటీలు జరుగుతాయి. ప్రతి పోటీలో స్త్రీ పురుషులకు విడి విడిగా మొదటి, రెండవ బహుమతులిస్తారు. పాల్గొనదలచిన వారు సైదాబాదు యల్. సి. హెచ్. కాలనీలోని అసోసియేషన్ ఆఫీసుకు వ్రాయవచ్చును.

* * *

కమెండో ఫోరం "గోల్డ్‌పెన్" అవార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

విజయవాడలో ది హిందూ పత్రిక విలేకరి శ్రీ సి.మాధవరావును1975లో ఉత్తమ పత్రిక రచయితగా కమెండోఫోరంనిర్ణేతల సంఘం నిర్ణయించింది. ఈయనకు 5000 రూపాయల నగదు,ఒక మొమెంటో వచ్చే మార్చిలో జరిగే సమావేశంలో బహూకరిస్తారు.

శ్రీ మాధవరావువయస్సు 35 సంవత్సరాలు.1960లోఆంధ్ర విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడైన తర్వాత 1961లో విజయవాడ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో 1970 వరకు పనిచేశారు. 1970లో హిందూలో విలేకరిగా చేరారు.

నేడే చూడండి నేడే చూడండి
ఎస్. సి. మెహ్రా సమర్పించు
"సలాఖే"
(ఈస్ట్‌మన్‌కలర్)
దర్శకత్వం ఏ. సలామ్
సంగీతం రవీంద్రజైన్

శశికపూర్, సులక్షణాపండిట్, రమేష్‌దేవ్, సుధీర్, సజ్జన్, జైరాజ్, కేష్టోముఖర్జీ, షమ్మీకపూర్, మహమూద్
విక్రాంతి—3-15, 6—30, 9—30
శ్యామ్ స్కైలైన్ అల్కా సంగీత్—70 ఎం.ఎం.
3.30, 6—30, 9.30

విజయవంతమైన 17వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30
సురేష్ ప్రొడక్షన్స్
సోగ్గాడు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి.రామానాయుడు
బసంత్ (హైదరాబాదు) చిత్రాణి (సికిందరాబాదు) సరోజ్ (వరంగల్) సుందర్ (ఖమ్మం)
రమేష్ (నిజామాబాద్) అశోక్ (మహబూబ్‌నగర్) బాలకృష్ణ (కరీంనగర్)
—విజయాసురేష్ పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 8వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2—30, 6—15, 9—30


సుదర్శన్ 35 ఎంఎం — ఎయిర్ కూల్డు,హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
రామా—వరంగల్ వెంకటలక్ష్మి—ఖమ్మం ప్రభాత్—నిజామాబాద్
శ్రీనివాస్—మిర్యాలగూడ రామా—బెల్లంపల్లి

విజయవంతమైన 10వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

సుదర్శన్-70ఎం.ఎం. — ఎయిర్ కూల్డ్, హైదరాబాద్
అలంకార్ — సికింద్రాబాద్
కాకతీయ (వరంగల్) అంబే (ఖమ్మం) భారత్ (కరీంనగర్) భారత్ (మహబూబ్‌నగర్)
అడ్వాన్సు బుకింగు [illegible] రోజూ [illegible] 11 గంటల నుండి మ: 1గంటవరకు సా: 4 గంటల [illegible]

రాష్ట్రమంతటా ఆర్థిక కార్యక్రమాల పట్ల ప్రజల సమధికోత్సాహ ప్రదర్శన

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 1

ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ సమితిలోని కుంట్లూరు గ్రామంలో సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ బి. సుదర్శనరావు ఇక్కడి సామూహిక సేద్యపుబావికి ప్రారంభోత్సవం చేశారు. దీనివల్ల 44మంది హరిజనులు ఆరు ఎకరాల భూమిని సాగు చేసుకొనవచ్చును. తొర్రూరులో 40మంది హరిజనులు 11 ఎకరాల భూమిని సాగు చేసుకొనడానికి వీలుపడే సామూహిక సేద్యపుబావికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. నాగోలులో మహిళల కుట్టుమిషన్ కేంద్రానికి శ్రీ సుదర్శనరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో 40మంది పేద మహిళలు సంవత్సరంపాటు కుట్టుపని ఎంబ్రాయిడరీలో శిక్షణపొందుతారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో బ్లాక్‌డెవలప్‌మెంటు అధికారి శ్రీ బి. ఎస్. కృష్ణమూర్తి ప్రసంగించారు. శ్రీ జి. లక్ష్మీకాంతరావు వందనసమర్పణ చేశారు. శ్రీ బి. సుదర్శనరావు చంపాపేట కుట్టుమిషన్ కేంద్రంలో శిక్షణ పూర్తియైన పేద మహిళలకు ఉచితంగా పది కుట్టుమిషన్లను పంచిపెట్టారు. శిక్షణ పూర్తియైన 20 మంది మహిళలకు బ్లాక్‌డెవలప్‌మెంటు అధికారి శ్రీ బి.ఎస్. కృష్ణమూర్తి సర్టిఫికేట్లు పంచిపెట్టారు.

ఆదోని

ఆదోని రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ యస్. నాగయ్య అధ్యక్షతన ప్రధాని ఆర్థికదినోత్సవసభ జరిగినది. స్థానిక పోలీస్ అసిస్టెంట్ సూపరింటెండెంటు ట్రిబ్యూనల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి శ్రీ ఎం. విఠల్‌మూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. శాసన సభ్యుడు శ్రీ హాల్వి సత్యనారాయణ 182 మంది భూవసతిలేని పేదవారికి పెద హరిణం గ్రామవాస్తవ్యుడు శ్రీ రామమూర్తి ఇచ్చిన 300 ఎకరాల భూమితో కలిపి 374 ఎకరాల 85 సెంట్ల భూమినిపంచిపెట్టారు. కవళె గ్రామ రైతులకు 10 ఎడ్లబండ్లు ఎద్దులు, చిన్నతుంబళం గ్రామస్థులకు ఆర్థికాభివృద్ధి పథకం క్రింద 17 పాడిపశువులు, పన్నకారు రైతులకు 8 స్ప్రేయర్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

లక్సెట్టిపేట

లక్సెట్టి పేటలో ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యా సంస్థల విద్యార్థులు ప్రజలు గొప్ప ఊరేగింపు జరిపారు. గ్రామ సర్పంచ్ శ్రీ సూరె కృష్ణయ్య, శాసన సభ్యుడు శ్రీ కె.వి. కృష్ణారావు ప్రభృతులు ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ వై. రామారావు, గ్రామ సర్పంచ్ శ్రీ సూరె కృష్ణయ్య, అడ్వొకేట్ శ్రీ వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. గుర్రకోట గ్రామానికి చెందిన 65 మంది హరిజనులకు శాసన సభ్యుడు శ్రీ కె. వి. కృష్ణారావు ఇండ్ల స్థలాల పట్టాసర్టిఫికేట్లు పంచిపెట్టారు.

జన్నారం గ్రామంలో నిర్మల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఆర్. గోవిందరావు గిరిజనులకు సాముదాయికంగా వ్యవసాయ భూములు పంచిపెట్టే పథకానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకం క్రింద 65 మంది గిరిజనులకు 115 ఎకరాల భూమిని పంచి పెట్టారు. శాసన సభ్యుడు శ్రీ కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికై ఇచ్చిన ప్రభుత్వ నిధులను వారు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.

తహశీల్దార్ శ్రీ కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ శ్రీ గోపాలరావు ప్రభృతులు ఈ సభకు హాజరైనారు.

ఈ ఉత్సవాల సందర్భంగా మాదేరిపేటలో హరిజనుల సౌకర్యార్థం పదివేల రూపాయలవ్యయంతో సామూహిక సేద్యపు బావి త్రవ్వకానికి ప్రారంభోత్సవం జరిగినది.

మంచిర్యాల

మంచిర్యాలలో జరిగిన ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవానికి రాష్ట్ర చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు హాజరైనారు. ఈ సభలో ప్రసంగిస్తూ ప్రధాని నాయకత్వంలో పదేళ్లుగా సాధించిన ప్రగతిని వివరించారు. 1966 నుండి 'గరీబీ హటావో' ధ్యేయంతో ఇంతవరకు ప్రధాని చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం సమాజంలో అసమానత్వం అసమాన వినియోగం తదితర దురన్యాయాలను తూలద్రోయడానికేనని సూచించారు. స్వయం ఉపాధి పథకాలను చేపట్టే యువకులు శ్రమించాలని కోరారు. అనంతరం మంత్రి శ్రీ కేశవులు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కూడా ప్రసంగించారు. శాసన సభ్యుడు శ్రీ కె. వి. కృష్ణారావు సభలకు అధ్యక్షత వహించారు.

అనంతరం ఆంధ్రా సిమెంటు కంపెనీ ఆవరణలో కంపెనీ జనరల్ మేనేజర్ అధ్యక్షతన సభజరిగినది. శాసనసభ్యుడు శ్రీ కె. వి. కృష్ణారావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అర్జునరావు ప్రభృతులు ప్రసంగించారు.

మంచిర్యాల దర్జీపనివారల సంఘంలో జరిగిన ఆర్థిక కార్యక్రమ దినోత్సవ సభకు మంత్రి శ్రీ కేశవులు హాజరైనారు. శ్రీ హనుమంతరావు సభకు అధ్యక్షత వహించారు. నేతాజీ సాహిత్య సాంస్కృతిక సంఘంలో జరిగిన నేతాజీ జన్మదినోత్సవ సభకు మంత్రి శ్రీ కేశవులు హాజరైనారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. నరసింహారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ అంశాలలో గెలుపొందిన వారికి మంత్రి బహుమతి ప్రదానం చేశారు. శాసన సభ్యుడు శ్రీ కె. వి. కృష్ణారావు ప్రసంగించారు.

తిమ్మాపూర్‌లో జరిగిన బహిరంగసభలో మంత్రి శ్రీ కేశవులు హరిజనులకు వెనుకబడిన కులాలవారికి ఇండ్లస్థలాల పట్టా పంచిపెట్టారు.

ఆదిలాబాద్

ఆదిలాబాద్‌లో విధాన పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ముక్‌సిరీషా అధ్యక్షతన ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవం జరిగినది. రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. శాసనసభ్యుడు శ్రీ ఎం. ఎ. కరీమ్ అతిథులకు స్వాగతం చెప్పారు. జిల్లాకలెక్టర్ శ్రీ కె. సి. మిశ్రా ప్రధాని ఆర్థిక కార్యక్రమాలవల్ల దేశంలో సాధించిన ప్రగతిని వివరించారు.

జిల్లాలో చేపట్టిన 32 అభివృద్ధి పథకాలకు మొత్తం 2 లక్షల 22 వేల రూపాయల మేరకు రుణాలు మంజూరుచేశారు. మొత్తంలో లక్ష రెండువేలైదువేల రూపాయలు ఆదిలాబాద్ ఆంధ్రాబ్యాంక్ శాఖ ఇచ్చింది. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ కె. ఎస్. పి. అన్సారీ వందన సమర్పణ చేశారు.

అచ్చంపేట

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా స్థానికవిద్యాసంస్థలవిద్యార్థులు గొప్ప ఊరేగింపుజరిపారు. శ్రమదానంలో హరిజనవాడల పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

యువజనులకు, పాఠశాల విద్యార్థులకు మహిళలకు ఆటలపోటీలు నిర్వహించారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగసభలో బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి శ్రీ ఎం. ఎ. జలీల్‌ఖాన్ ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. స్థానిక ఉమామహేశ్వర కళాసమితి ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటు చేశారు. తాలూకా పౌరసంబంధ శాఖాధికారి శ్రీ కె. దశరథం వందనసమర్పణ చేశారు.

సిరిసిల్ల

సిరిసిల్ల సమితి కార్యాలయంలో బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి అధ్యక్షతన ఆర్థిక కార్యక్రమ దినోత్సవ సభ జరిగినది. శ్రీయుతులు కొండాశంకర్ చాకలిరాములు, డి. సత్యనారాయణ తదితరులు ఈసభలో ప్రసంగించారు. వ్యాసరచనపోటీలు నిర్వహించి ఉత్తమ రచనలకు బహుమతులు పంచిపెట్టారు.

ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నంలో ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవాలు స్థానిక విద్యాసంస్థల విద్యార్థుల ప్రభాతభేరితో ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ తూర్పువిభాగం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీమతి షీలా భిడే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మహిళలకు రంగూలీ పోటీలు నిర్వహించారు. తదనంతరం జరిగిన బహిరంగ సభలో పంచాయతీసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాల్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. హరిజన గిరిజన హాస్టల్ విద్యార్థులకు నోటుపుస్తకాలు పంచిపెట్టారు.

సమితిలోని 15 హరిజన గ్రామాలలో త్రవ్వకాలు పూర్తి అయిన సామూహిక సేద్యపు బావులకు విద్యుచ్ఛక్తి మోటార్లు సరఫరా చేశారు. మూడు గ్రామాలలోని నీటి పారుదల పంపుసెట్లకు అసిస్టెంట్ కలెక్టర్ శ్రీమతి షీలాభిడే ప్రారంభోత్సవం చేశారు. మూడు గ్రామాలలోని హరిజన బస్తీలలో విద్యుదీకరణ చేశారు.

స్థానిక హైదరాబాద్ స్టేట్‌బ్యాంక్ శాఖ మహిళామండలిలోని 12 మంది సభ్యులకు పాడి పశువుల కొనుగోలుకై 36,800 రూపాయల రుణాలు పంచిపెట్టింది. ఈ మొత్తంలో 20 శాతం ధనాన్ని రాష్ట్ర మహిళాసహకార ఆర్థిక సంస్థ మంజూరు చేసింది. సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాల్‌రెడ్డి రుణాల మంజూరు పత్రాలు పంచిపెట్టారు.

కొడంగల్

కొడంగల్‌లోని విద్యాసంస్థల విద్యార్థుల ప్రభాత భేరితో ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ మంజూర్ అహమద్ సమితి కార్యాలయంలో ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాలను ఆవిష్కరించారు. అనంతరం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. శాసన సభ్యుడు శ్రీ ఎస్. వెంకటయ్య సమితిలోని 214మంది వెనుకబడిన తరగతుల వారికి నివేశన స్థలాల పట్టా సర్టిఫికెట్లు పంచిపెట్టారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. లక్ష్మణరావు, తహసిల్దార్ శ్రీ పి. ఎల్. బాబూరావు తదితరులు సభలో ప్రసంగించారు.

భీమ్‌గల్

నిజామాబాదు జిల్లా భీమ్‌గల్ గ్రామంలో జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ శంకర్ ప్రభాకర్ అధ్యక్షతన ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవం జరిగినది. స్థానిక విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులు ప్రభాత భేరి జరిపారు. గ్రామలక్ష్మి శిక్షణ శిబిరానికి శ్రీ ప్రభాకర్ ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ జి. సుదర్శనరావు బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ సి. నారాయణ విధానపరిషత్ సభ్యుడు శ్రీ ఎ. వి. నారాయణరెడ్డి సమితి మాజీ అధ్యక్షుడు జి. మురళీ మనోహర రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఆటలపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విధాన పరిషత్ సభ్యుడు శ్రీ ఎ. వి. నారాయణరెడ్డి బహుమతి ప్రదానంచేశారు. విద్యా విస్తరణ శాఖాధికారి శ్రీ బి. నారాయణవర్మ వందన సమర్పణ చేశారు.

జోగిపేట

జోగిపేట పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రధాని ఆర్థిక కార్యక్రమదినోత్సవసభకు గ్రామసర్పంచ్ శ్రీ డి. గాలయ్య అధ్యక్షత వహించారు. విధానపరిషత్ సభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి శ్రీ మహమూద్ అలీఖాన్ స్థానిక న్యాయవాది శ్రీ ఎం. దుర్గారెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు. శ్రీ బందారు గాలయ్య వందనసమర్పణతో సభ ముగిసింది.

కొమ్మునారిపల్లి

శ్రీకాకుళం జిల్లా కొమ్మునారిపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు జాతీయ సేవాపథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ సమాజంలోని దురాచారాలను అంతం చేయడానికి ప్రధాని ఆర్థిక కార్యక్రమం ఒక్కటే మార్గమని ప్రసంగించారు. అనంతరం పాతపట్నంలోని జూనియర్ కళాశాలలో జరిగిన బహిరంగసభలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రసంగించారు.

దేవరకొండ

ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. పాండురంగారావు ప్రధాని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీ టి. గోపాలరావు, శ్రీ పాండురంగారావుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం జరిగినది. కేంద్ర మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి శ్రీ టి. జంగయ్య, డి. దామోదరరెడ్డి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామర్లకోట

సామర్లకోట జగ్గమ్మగారిపేట మునిసిపల్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ప్రధాని ఆర్థిక కార్యక్రమంపై చర్చాగోష్ఠి జరిగినది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పూరెళ్ళ పూడి వీరభద్రరావు గోష్ఠికి అధ్యక్షత వహించారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ డి. వి. సుబ్రహ్మణ్యం ఈ గోష్ఠి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ప్రధాని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇరవై మంది విద్యార్థులు ప్రధాని ఆర్థిక కార్యక్రమ సూత్రాలను వివరించారు. విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

తణుకు

తణుకు పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీ జగన్నాధరావు పతాకావిష్కరణచేశారు. అనంతరం జరిగిన సభకు శ్రీ జగన్నాధరావు అధ్యక్షత వహించారు. ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడానికి సిబ్బంది ప్రతిజ్ఞస్వీకరించారు.

సమితి కార్యాలయంలో అభివృద్ధిశాఖాధికారి శ్రీ వ్యాసకుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.

మిర్యాలగూడెం

మిర్యాలగూడెంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎం. రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా ఊరేగింపు జరిగినది. సమితి కార్యాలయం ఆవరణలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీ వి. నరసింహారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. పలువురు అధికారులు ప్రముఖులు ప్రసంగించారు. బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ కె. పద్మారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

కామారెడ్డి

కామారెడ్డి తహశీల్ కార్యాలయం వద్ద జరిగిన ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవ సభకు శాసన సభ్యుడు శ్రీ వై. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ కె. పురుషోత్తమరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎస్. వెంకన్న [illegible] శాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ పి. రాజమోహనరావు సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. తహశీల్దార్ శ్రీ జి. లింగారెడ్డి, ఇనాం భూముల వ్యవహారాల శాఖ తహశీలార్ శ్రీ భీమ్‌రావు ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

శ్రీ కాసిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ పాండురంగశర్మ, శ్రీ కృపానిధి ప్రభృతులు ప్రధాని ఇరవైసూత్రాలను వివరించారు. పంచాయతీ సమితి మేనేజర్ శ్రీ ఎస్. కుచేలం వందన సమర్పణ చేశారు.

కోహీర్

జహీరాబాద్ తాలూకాలోని కోహీర్ గ్రామంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారెడ్డి అధ్యక్షతన ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవ సభ జరిగినది. జిల్లా కలెక్టర్ శ్రీ వి. చాంగ్‌సన్ అతిథులకు స్వాగతంచెప్పారు. తెలంగాణా అభివృద్ధి ప్రణాళికల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. జగన్నాధరావు ఈ సభలో ప్రసంగించారు. శాసనసభ్యుడు శ్రీ ఎం. బాగారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

మెదక్

ప్రధాని ఆర్థిక కార్యక్రమ దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ శ్రీ బి. సత్యనారాయణ తాలూకాలోని 31 గ్రామాలకు చెందిన షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్ తరగతుల వారికి 200 భూవసతి పట్టాలు పంచిపెట్టారు. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ పి. భిడే ఈ సందర్భంగా జరిగిన సభకు హాజరైనారు.

హైదరాబాద్ హరిజన సంక్షేమ సంఘం

ప్రధాని నెహ్రూజీ [illegible] ఊరేగింపు సందర్భంలో నేడు ఉదయం హరిజన సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. నగర కాంగ్రెస్ కమిటీ ముఖ్య కార్యదర్శి శ్రీ టి. యం. దాస్ అధ్యక్షత వహించారు. యువజన నాయకుడు శ్రీ ఓ. యస్. చంద్రప్రకాష్, స్వాతంత్ర్య యోధుడు శ్రీ హనుమాన్ ప్రసాద్, శ్రీ సి. ముత్యాలు, శ్రీ కిషన్, శ్రీ రాజనరసింహ ప్రసంగించారు.

నగర కాంగ్రెస్ కమిటీ మైనారిటీల మహిళావిభాగం సమావేశానికి, నగర మైనారిటీ సమావేశానికి నగరకాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ యం. ఎ. సుకూర్ అధ్యక్షత వహించారు.

కడపలో స్పోర్ట్సు సేవలు

కడప, ఫిబ్రవరి 1 (సమాచార్)

విద్యా వారోత్సవాల సందర్భంగా ఇటీవల కడపలోని వివిధ పాఠశాలలకు చెందిన స్పోర్ట్సు గర్ల్సు పట్టణ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు.

పోయినవి

మా సొసైటీకి చెందిన పవర్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ పర్మిట్లు పోయినవి. కనుగొన్నవారు వాటిని క్రింద తెల్పిన చిరునామాకు పంపినచో తగిన బహుమతి ఇవ్వబడును.

పర్మిట్ నెం. పి.ఎల్.సి/ఎ.పి./2347/2965. తేది. 28-10-74.

చెక్ పర్మిట్ నెం. ఆర్. ఒ. ఎం/ పి.ఎల్.సి/ఎ.పి. IV/2347 తేది. 28-10-74.

బాపూజీ పి. డబ్ల్యు. సి. పి. అండ్ ఎస్. ఎస్. లిమిటెడ్ (పి.ఓ.) నాగారం, ముత్వర్ల (జిల్లా వరంగల్) (ఆర్-6888)

పురుషులకు శుభసూచన: పెండ్లికన్న ముందు లేక పెండ్లి తర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక అంటు వ్యాధులను గమనించి



శ్రీడా॥ దేశ్‌ముఖ్ ఎల్ఎంఎంఎస్‌ను సంప్రదించండి. ఇవ రియోవన సంపదపొందండి. నరముల బలహీనతకు ఎం ట్రీక్ మిషనులో చికిత్స చేయబడును సమయం ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00 నుండి 8-30 గంటల వరకు.

రూప్ క్లినిక్

దిల్‌షాద్ టాకీస్ ప్రక్కన మొదటిఅంతస్తు ముల్లాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు-ఆం.ప్ర. గమనిక: ఆదివారంకూడా తెరిచియుండును.

వివాహాల సీజనులో నూతన రంగుల వస్త్రాలలో కనిపించండి
మీరు ఊహించలేనన్ని రకాల శ్రేణిలో
సూటింగులు, షర్టింగులు మరియు చీరలు
పెండ్లిండ్ల సీజనుకు ఇప్పుడే వచ్చాయి!
మావద్ద కొనుగోలుచేసి పొదుపు చేయండి!
వస్త్రాలలో ప్రతిది అధునాతనమైనవాటికి
అనూరాధ
క్రొత్తగా తెరువబడిన అత్యంత అధునాతనమైన, విలాసవంతముగా అలంకరింపబడిన షోరూమ్
కోఠి, టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట, హైదరాబాద్ ఫోను: 45786

జవుళిమిల్లుల్లో 10 వేల బేళ్ల స్టాండర్డ్ వస్త్రాలనిల్వలు

సహకారసంఘాలసమాఖ్యాధ్యక్షునివిమర్శ

అహమదాబాద్, ఫిబ్రవరి 1 (సమాచార్)

దేశంలోని బట్టలమిల్లులు తమవద్దగల వస్త్రాల నిల్వలవిషయంలో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య ఆరోపించినది.

తమవద్దగల వస్త్రాల నిల్వలగురించి ఇటు ప్రభుత్వానికి, అటు వినియోగదారుల సమాఖ్యకు తెలియజేయాలని, బొంబాయిలో గతబుధ, గురువారాలలో జరిగిన సమావేశంలో వస్త్రాలను ప్రదర్శించాలని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ బట్టల మిల్లులను ఇంతకుముందు ఆదేశించినట్లు సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ మహేశ్‌షా నేడిక్కడ చెప్పారు.

సహకారసంఘాలు వస్త్రాలు కొనుగోలు చేయడానికి వీలుగా ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసారు. మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, కేరళ, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన సహకార సమాఖ్యల ప్రతినిధులు సమావేశానికి హాజరైనట్లు శ్రీ షా చెప్పారు.

గతసంవత్సరాంతంవరకు బట్టలమిల్లుల వద్ద పదివేల ఎనిమిదివందల బేళ్లమేర స్టాండర్డు వస్త్రాల నిల్వలు పేరుకొనిపోయాయి. కాని వాటి ప్యాకింగ్, విడుదల, నాణ్యతగురించి సరియైనవివరాలను మిల్లులు తెలుపలేదని ఆయన ఆరోపించారు.

కొలనుపాక యువజన సంఘం

భువనగిరి, ఫిబ్రవరి 1

భువనగిరి తాలూకా కొలనుపాక గ్రామంలో ఇటీవల ఏర్పాటైన ఇందిరా యువజన సంఘానికి జిల్లాకలెక్టర్ శ్రీ సి.సి. విలియమ్స్ ప్రారంభోత్సవం చేశారు. యువజన సంఘం భవననిర్మాణానికి ఐదువేల రూపాయలు, మహిళా మండలి భవననిర్మాణానికి రెండువేల ఐదువందల రూపాయలు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. యువజనులు క్రమశిక్షణ అలవరచుకొని గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన సూచించారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలకు అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

వ్యవసాయం, పశుపోషణ, మత్స్య పరిశ్రమ రంగాలలో గణనీయమైన కృషి సల్పిన శాస్త్రవేత్తలకు వ్యవసాయ, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ జగజీవనరాం మొన్న అవార్డులు అందజేసారు.

వ్యవసాయం, పశువిజ్ఞాన శాస్త్రంపై హిందీలో గ్రంథాలు రచించిన రచయితలకు కూడా ఆయన బహుమతులు పంచిపెట్టారు.

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వార్షిక సమావేశాల సందర్భంగా ఈ బహుమతులు అందజేసారు.

వ్యవసాయం, తత్సంబంధమైన విషయాలపై గ్రంథ రచన చేసిన హిందీ రచయితలకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్మారక బహుమతులను నేడు తొలిసారిగా అందజేసారు.

"బాజీ సేహాంకిశేతీ" అనే గ్రంథానికిగాను డాక్టర్ మహాబలరాం, డాక్టర్ అంబికాసింగ్‌కు ఐదువేల రూపాయల ప్రథమ బహుమతి లభించినది.

"పశుపాలన్ ఏవం పశు చికిత్స విజ్ఞాన్" అనే గ్రంథానికిగాను డాక్టర్ దేవినారాయణ పాండేకు 2500 రూపాయల ద్వితీయ బహుమతి లభించినది.

పటిష్ఠమైన పంపిణీ వ్యవస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)

అత్యవసరపరిస్థితి అనంతరం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్ఠవంతమై బలహీన వర్గాల ప్రజలకు విస్తృతంగా సేవ చేసినదని నిన్న విడుదల చేసిన ఒక అధికార ప్రకటన పేర్కొన్నది. నిత్యావసర వస్తువులు పంపిణీచేసే ఈ విధానం వలన దాదాపు నాలుగున్నర కోట్ల మంది ప్రయోజనం పొందుతున్నారని ఆ ప్రకటన వివరించింది.

ఆలూరు లలితకళాసమితి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఆలూరు, ఫిబ్రవరి 1

"తెలుగు తియ్యని భాష. ఇలాంటి తెలుగు సాహిత్యంపట్ల జనంలో అభిరుచి కలిగించడానికి ఆలూరు లలితకళా సమితి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను". అని డాక్టర్ సి. నారాయణరెడ్డి ఈ నెల 25న స్థానిక లలిత కళా సమితిని ప్రారంభించిన సందర్భంలో అన్నారు.

డాక్టర్ నారాయణరెడ్డి తెలుగు తియ్యదనాన్ని గురించి పెక్కు ప్రాచీన కావ్యాల నుండి ఉదాహరణలిస్తూ, మనోజ్ఞంగా గంటసేపు ప్రసంగించి శ్రోతలను అలరింప చేశారు. సమావేశానికి స్థానిక విధాన సభ సభ్యుడు శ్రీ సి. రాజరత్నం అధ్యక్షత వహించారు. లలిత కళా సమితి అధ్యక్షుడు, స్థానిక పంచాయతి సర్పంచ్ శ్రీ దేవేంద్రప్ప స్వాగతం పలికారు. తర్వాత డాక్టర్ నారాయణరెడ్డికి, స్థానికకవులు శ్రీయుతులు శివప్ప, ఎంగన్న, జి. అంజనేయులను శ్రీ ఎ. నాగరాజారావు చందన తాంబూల నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీయుతులు శివప్ప, ఎంగన్న అంజనేయులు స్వీయకవితాగానం చేశారు. శ్రీ బాలసుబ్రహ్మణ్యం మిమిక్రీ తోను, శ్రీయుతులు రాజశేఖరరెడ్డి, మధుబేటి ప్రదర్శనలతోను ప్రేక్షకులను సంతోష పరచారు. వారికి శ్రీ రాజరత్నం బహుమతులిచ్చారు. చిననగ శ్రీ టి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.



భారతదేశంలో ఎక్కువగా కోరబడుచున్న మోటర్ స్టార్టర్

7.5 హెచ్.పి. వరకు గల మోటర్లకు ఎల్ & టి టైపు ఎంకె 1 డైరెక్ట్-ఆన్-లైన్ మోటర్ స్టార్టర్. 45 హెచ్.పి. వరకు మోటర్లకు ఇతర డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు గూడా లభ్యము కాగలవు.



తయారుచేయువారు: లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

అథరైజ్డ్ స్టాకిస్టు: యునైటెడ్ ఎగ్రో ఇంజనీరింగ్ (ప్రైవేట్) లిమిటెడ్

147, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74301 & 74118

20% వరకు ప్రత్యేక తగ్గింపు!

బనారసు * కాంచీపురం * ధర్మవరం

బెంగుళూరు * పోచంపల్లి మరియు నారాయణ్‌పేట

సిల్కు చీరెలపై

జీవన్ బ్రదర్స్

(తక్కువ ఖరీదుకు మేలైన వస్త్రాలు లభించే ప్రదేశము)

సుల్తాన్ బజార్ (జైన్ టెంపుల్ ఎదుట)

హైదరాబాదు ఫోన్: 46064

(BREEZE)

ఎం. బి., బి. ఎస్.

పాండి, వెల్లూరు మరియు ఎ ఎఫ్ ఎం సి లకు తరగతులు ప్రారంభింపబడినవి:

రావూఫ్ ట్యుటోరియల్స్

క్యాంక్ స్ట్రీట్, హైద్రాబాద్-1, ఫోన్: 51577

Khan & Sons)

బి. ఏ; బి. కామ్; బి. ఎస్‌సి.

మొదటి సంవత్సరము

(సంవత్సరవారీ పరీక్ష)

ఫిబ్రవరి నుండి తరగతులు ప్రారంభం: సాయంకాలపు తరగతులు:

రావూఫ్ ట్యుటోరియల్స్

క్యాంక్ స్ట్రీట్, హైద్రాబాద్-1, ఫోన్: 51577

Khan & Sons

విద్యావ్యాప్తికి, స్వయం ఉపాధికి పోస్టుగ్రాడ్యుయేట్ల ఆదర్శకృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

నిరుద్యోగులైన సుమారు పాతికమంది పోస్టు గ్రాడ్యుయేట్లలో రెండేళ్ళక్రితం నగరంలో ఏర్పడి, తూర్పు గోదావరిజిల్లా పుల్లేటి కుర్రు గ్రామంలో సహకార పద్ధతిపై జూనియర్ కాలేజీ స్థాపించిన "ఆదర్శ విద్యా సమితి", త్వరలో తన కార్యకలాపాలను ఇతర ప్రాంతాలకు కూడా విస్తరింప జేయనున్నది.

వేరువేరు సబ్జెక్టులకుచెందిన ఈపోస్టు గ్రాడ్యుయేట్లు గ్రామీణప్రాంతాల విద్యావసతుల ఏర్పాటుతో పాటు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగాచేపట్టిన ఈపథకం విజయవంతమైనట్లు విద్యా సమితి అధ్యక్షుడు శ్రీ సి. కె. ఆర్. శర్మ, కార్యదర్శి శ్రీ కె.జి. ఆర్. నాగేశ్వరరావు, కరెస్పాండెంటు శ్రీ ఎస్.వి. రత్నం నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

ఈసమితి మొదట కాలేజీస్థాపనకు దరఖాస్తుపెట్టినపుడు ప్రభుత్వం సమ్మతించకపోయినా కనీస స్థాపనా నిధుల విషయంలో మినహాయింపు కూడా ఇచ్చింది. తర్వాత ఎకరానికి ఏడాదికి పంద రూపాయల నామమాత్రపు అద్దెతో గ్రామీణులు సమకూర్చిన స్థలంలో పాకలువేసి "ఆదర్శ విద్యా సమితి" సభ్యులు కాలేజీ నెలకొల్పారు. కాలేజీ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉపాధ్యాయులు కూడా నామమాత్రంగా నిరుడు నెలకు 150 రూపాయలు, ఈఏడు నెలకు 200 రూపాయల చొప్పున వేతనాలు తీసుకొని, అందులో నుండి తిరిగి 5శాతం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం ఇచ్చారు.

ఇదే విధంగా జూనియర్ కాలేజీలు స్థాపించ వలసిందిగా తూర్పుగోదావరి జిల్లా అంగర, గుంటూరు జిల్లా కాలివర గ్రామాల వారు కోరారని, తగిన నిధులు లభించిన పక్షంలో ఇందుకు తాము సిద్ధంగా ఉన్నామని విద్యాసమితి ప్రతినిధులు అన్నారు.

పులేటి కుర్రుకాలేజీకి నిధుల కొరకు తాము ఒక ప్రత్యేక సంచికను, కొన్ని పుస్తకాలను ప్రచురించనున్నట్లు వారు తెలియ జేసారు.

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. బలము లభిల హీనతకు వెంటనే ప్రఖ్యాతి గాంచిన డా. రాజా ఎం.బి. ను సంప్రదించి క్రొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అన్నింటు రోగుల విషయంలో 12 గంటల సమయం దాలును వేళలు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రకాశ్‌టాకీస్‌వద్ద హైదరాబాద్-27 ఫోన్: 52519

(Khan & Sons)

వినియోగదారులకు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ప్రధాని ఇరవై సూత్రాల పథకం క్రింద వినియోగదారులకు అధిక ప్రయోజనం చేకూర్చడానికి శేఖర్ సోప్ వర్క్సు వారు ప్రారంభించిన సూపర్‌షీల్ డిటర్జెంట్ పథకానికి సంబంధించిన బహుమతులను సుప్రసిద్ధ సినిమానటుడు శ్రీ కె. సత్యనారాయణ నేడు వినియోగదార్లకు ప్రదానం చేశారు.

నేడు ఇక్కడ కల్ మిత్రమండలి హాలులో ఏర్పాటయిన ప్రత్యేక ఉత్సవంలో ఉక్కు అల్మారా, కుట్టుమిషన్, హీరో సైకిళ్ళను వినియోగదార్లకు ఆయన బహూకరిస్తూ ఇటువంటి ఉత్తమ పథకాన్ని నిర్వహిస్తున్నందుకు ఫ్యాక్టరీయజమానులు శ్రీ ఎం. ప్రకాశరావు, శ్రీ ఎం. నారాయణలను అభినందించారు.

ఆ తరువాత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

ఆర్థికపథకం అమలుకు దీక్ష

ఎ. వి. నిరంజనరావు ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1

చిత్తశుద్ధితో పనిచేయడం, క్రమశిక్షణ కర్తవ్యదీక్షవల్లమాత్రమే 20 అంశాల ఆర్థికపథకంలక్ష్యాన్ని సాధించడానికి వీలౌతుందని డిఫెన్సు అక్కౌంట్సు డిప్యూటీ కంట్రోలర్ శ్రీ ఎ. వి. నిరంజనరావు ఉద్ఘాటించారు.

ఢిల్లీబదిలీఅయినసందర్భంగాసికింద్రాబాద్ ఇ. ఎం. ఇ కేంద్రంలోని పి.ఎ.ఓ సిబ్బందిఇచ్చిన వీడ్కోలుసమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నిరంజనరావు,సామర్థ్యంతోను, కర్తవ్యదీక్షతోను సిబ్బంది పని చేస్తున్నందుకు ప్రశంసించారు.

నూతనజీవితం! నూతన బలం!

మీరుబలహీనతను కల్గివుంటే 27 సంవత్సరాల అనుభవంగల డాక్టర్ లాల్ (గవర్నమెంటు సర్టిఫైడు)ను స్వయంగా సంప్రదించండి. వీరు అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని విముక్తుల చేసారు. మందులతోనే కాకుండా ఎలక్ట్రిక్ మెషిన్‌తో చికిత్స చేయగలరు. వేళలు: ఉదయం 8.00 నుండి రాత్రి 9.00 గంటల వరకు ఆదివారం కూడా తెరచి వుండును.

లాల్ డిస్పెన్సరీ

అజంతా హోటల్ సమీపంలో తుల్జాభవన్ ఎదుట, కాచిగూడ, హైదరాబాద్-27

గలాడ కంటిన్యుయస్ కేస్టింగ్స్ లిమిటెడ్

అలాట్‌మెంట్ లెటర్లు పోయినవి

పేరు	అలాట్‌మెంట్ లెటర్ నెం.	తేది	షేర్ నెం.
శ్రీ శివరూప్ పారక్	12	24-4-1973	42701 నుండి 43200
శ్రీ వినోద్ కంకారియా	14	24-4-1973	48701 నుండి 45200
శ్రీ ప్రేమ్‌సాగర్ మిట్టల్	17	24-4-1973	46001 నుండి 47000
శ్రీ దేవ్ రూప్‌పారక్	26	24-4-1973	51501 నుండి 52000
శ్రీ ఏం. వెంకటరంగారెడ్డి	35	17-7-1973	70051 నుండి 70150
శ్రీమతి ఎం. శంకరి	39	17-7-1973	70301 నుండి 70350
శ్రీ డి. గోపాలరావు	40	17-7-1973	70351 నుండి 70400
శ్రీ పారూక్ డి. విక్కాజీ	41	17-7-1973	70401 నుండి 70450
శ్రీ ఆర్. బాలసుబ్రమణ్యన్	42	17-7-1973	70451 నుండి 70550
శ్రీ అంబికాప్రసాద్‌భాత్	71	17-7-1973	76301 నుండి 76500

పై వ్యక్తుల పేరిటగల అలాట్‌మెంట్ లెటర్లు పోయినవి. ఈ అలాట్‌మెంట్ లెటర్లకు సంబంధించిన ఎట్టి క్లయిములైనా ఈ తేదీనుండి ఒక నెలలోగా కంపెనీ రిజిష్టర్డు కార్యాలయము: ఏ 2/6, ఐ. డి. ఎ. బ్లాక్-III ఉప్పల్, హైదరాబాదు-500039 కు తెలియజేయవలెను. లేనిచో పై పేరుగల యజమానులకు షేర్ సర్టిఫికేట్లు ఇవ్వబడును మరియు ఎట్టి క్లయిములు పరిశీలింపబడవు.

ప్రదేశం: హైదరాబాదు. డి. సి. గలాడ,

తేది: 2-2-1976. మేనేజింగ్ డైరెక్టర్.

ఆర్థికకార్యక్రమంలో విశ్వాసం ఉన్నవారికే అమలుబాధ్యత

వి. సి. శుక్లా సూచన

కాన్పూర్, ఫిబ్రవరి 1 (సమాచార్)

నూతన ఆర్థిక కార్యక్రమం అమలు బాధ్యతను ఆ కార్యక్రమంలో విశ్వాసం గలవారికే అప్పగించాలని కేంద్రసమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడిక్కడ అన్నారు.

భయానికో, అవకాశవాదంతోనో, లేదా దీనిని భంగపరిచే ఉద్దేశంతోనో ఆర్థిక కార్యక్రమాన్ని పలువురు బలపరుస్తున్నట్లు వచ్చునని కాని ఈ విధంగా ఇటీవలి కాలంలో కొత్తగా తీర్థంపుచ్చుకొన్నవారు తప్పుడుపనులకు పాల్పడకుండా చూడవలసినబాధ్యత కాంగ్రెసు వాదులపై, అభ్యుదయ కాముకులైన మేధావులపై గలదని. ఆర్థిక కార్యక్రమం అమలులో మేధావుల పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడుతూ ఆయన అన్నారు.

విదేశ ఆర్థిక సహాయంవల్లనే దేశాభివృద్ధి సాధ్యమౌతుందనేవాదనను శ్రీ శుక్లా తిరస్కరిస్తూ, సహాయం చేసేదేశాలు చివరకు తాములాభపడటానికే చూస్తుంటాయని అన్నారు.

హైడ్రాలిక్స్ సంస్థకు షేర్ల సేకరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 1

హైదరాబాదులోని దేనిసన్ హైడ్రాలిక్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ 1975 డిసెంబర్‌లో మూలధన వాటాలసేకరణ ప్రారంభించి, ఆశించిన దానికన్నా ఎక్కువగా వాటాలను సేకరించింది.

దేనిసన్ హైడ్రాలిక్స్ సంస్థ అమెరికాలోని అబెక్స్ కార్పొరేషన్ నుండి ఆర్థిక సాంకేతిక సహకారం పొందుతున్నది. రాబోయే మే, జూన్ నెలలో ఈ సంస్థ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన అబెక్స్ దేనిసన్ హైడ్రాలిక్ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్కులు-రహదార్లు భవనముల శాఖ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కరీంనగర్

బహిరంగ వేలము ప్రకటన

మూలవాగు వేములవాడవద్ద మరియు మానేరు వాగుమీద కి. మీ. 84/1 వెంకటాపూర్ - మహాదేవ్‌పూరు రోడ్డు వంతెనలమీద టోల్సు (సుంకము) అమ్మకము ప్రకటన 1976-77 సంవత్సరమునకు.

1976-77 సంవత్సరము అనగా 1-4-1976 నుండి 31-3-1977 వరకు అంతమగు సంవత్సరమునకు ఈదిగువ పేర్కొనబడిన వంతెనలవద్ద సుంకము వసూలుచేసుకొనుటకు హక్కును 1851 సంవత్సరపు టోల్సు (సుంకము) యాక్టు 9వ సెక్షన్‌లో సబ్‌సెక్షన్ (1) ప్రకారము ఈదిగువ పేర్కొనబడిన పట్టికలో సూచించిన ప్రదేశమునందు నిర్దేశించిన ప్రకారము బహిరంగవేలము అసిస్టెంటు ఇంజనీర్లు, రహదార్లు భవనములు, పెద్ద (పడమట) కరీంనగర్ మరియు మహదేవ్‌పూర్ వారిచే ది. 10-3-1976 బుధవారము ఉదయము 11 గంటలకు వేలమువేయబడును. ఇందుకు సంబంధించిన వివరములు, ఇతర షరతులు, నియమములు పైఅసిస్టెంటు ఇంజనీర్ల కార్యాలయము వద్దనుండి రుసుము రూ. 10.45 పైసలు చెల్లించి పొందవచ్చును. ఈషరతుల రుసుము ట్రెజరీలోనైనా "882 పి. డబ్ల్యు. II ఓ. ఆర్." పద్దునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ & బి. కరీంనగర్ వారిపేర జమకట్టవలయును. కార్యాలయము పనిచేయు వేళలయందు ది. 16-2-76 నుండి షరతులు పొందవచ్చును.

షెడ్యూలు (పట్టిక)

క్రమ సంఖ్య	వంతెన పేరు	మోటుబడి సర్టిఫికేటు	వేలం వేయు తేది	ధరావతు సొమ్ము	ప్రభుత్వపు ప్రారంభపు పాట సొమ్ము	వేలము వేయు స్థలము	వేలము వేయు అధికారి	సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
1	2	3	4	5	6	7	8	
1.	వేములవాడ వద్ద మూల వాగుపై వంతెన	రూ. 4110/-	10-3-1976 బుధవారము ఉదయము 11 గం.	రూ. 1,000/-	రూ. 41,100/-	అసిస్టెంటు ఇంజనీరు పడమట రహదారులు భవనముల శాఖ వారి కార్యాలయము (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయపు ఆవరణలో) కరీంనగర్	అసిస్టెంట్ ఇంజనీర్ పడమట రహదారులు భవనముల శాఖ కరీంనగర్	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహదారులు, భవనములశాఖ, కరీంనగర్
2.	మానేరు నది పైన వంతెన వెంకటాపూర్-మహాదేవ్ పూర్ రోడ్డు కి.మీ. 84/1 వద్ద	1,880/-	"	1,000/-	18,800/-	అసిస్టెంటు ఇంజనీర్ రహదారులు భవనములశాఖ కార్యాలయములో మహాదేవపూర్ (గ్రా)	అసిస్టెంటు ఇంజనీర్ రహదారులు, భవనములశాఖ మహాదేవపూర్ (గ్రా)	-డిటో-

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

(ఆర్ అండ్ బి) కరీంనగర్

DIPR-167

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లి.,

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు నోటీసు నెం. 34/75-76

ఈ క్రింద తెలిపిన పనులకు పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. ఎ. పి. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్‌లలో తేది 10-7-1967 తో గల జి. ఓ. ఎం. ఎస్. నెం. 1077 లోని క్రొత్త విభజనల ప్రకారము రిజిస్టర్డు కాబడిన కంట్రాక్టర్ల నుండి సీలు వేయబడిన టెండర్లు చీఫ్ సివిల్‌ఇంజనీర్ ఏ.పి. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్ హైదరాబాద్-500040 వారు కోరుతున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	3	4	5	6	7	8	9	10	11	12
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	మహబూబ్‌నగర్‌లో శీతలీకరణ కేంద్రం వద్ద ఆఫీసుకు, షీడ్ గోదాము, పరిశ్రమలకు పాక్యరాలు, భవనాలు మరియు లోపలి రోడ్ల నిర్మాణము.	రూ. 2.00/- లక్షలు	రూ. 5.00	ఎల్.ఎస్	III వ తరగతి ఆపై తరగతులు	8 నెలలు	రూ. 20.85	21-2-76	18-2-76 నుండి 25-2-76	1-3-1976 సా. 3 గం. వరకు	1-3-76 సా. 3-15 గం.

1. పైన తెలియపర్చిన షెడ్యూళ్ళ ఖరీదును చీఫ్ సివిల్ ఇంజనీర్ ఏ. పి. డి. డి. కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్ హైదరాబాద్ వారి పేరిట తీసుకున్న బ్యాంకు డ్రాఫ్టును వ్రాతపూర్వకమైన దరఖాస్తుకు జతపర్చి పైన తెలియపర్చిన తేదీలలోపు పనిరోజులలోనే పని ఆఫీసుపని వేళలలో దాఖలు చేసి ఆఫీస్ ఆఫ్‌ది చీఫ్ సివిల్‌ఇంజనీర్ ఏ. పి. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్ లాలాపేట హైదరాబాద్-500040 నుండి టెండరు షెడ్యూళ్ళ ప్లానులు, స్పెసిఫికేషన్లు షరతులు, నిబంధనలను స్వయంగా తీసుకొనవలెను.
2. టెండరు షెడ్యూళ్ళ కొరకు దాఖలు చేసే అభ్యర్థనతోపాటు టెండర్లు తమ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన తగిన రుజువులను కూడా దాఖలు చేయవలెను. దరఖాస్తులో పై రుజువులు దాఖలు చేయనపుడు లేదా షెడ్యూళ్ళ తీసుకొనుటకు ముందుగానైనా దాఖలు చేయనపుడు టెండరు షెడ్యూళ్ళు జారీచేయబడవు.
3. పైన తెలిపిన ధరావతును చీఫ్ సివిల్ ఇంజనీర్ ఏ. పి. డి. డి. కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్-500040 వారి పేరిట బ్యాంకు డ్రాఫ్టు రూపంలో సీలుపేసిన కవర్లకు జతపర్చి పంపవలెను. ఆ విధంగా జతపరచని టెండర్లు నిరాకరింపబడును.
4. టెండరు షెడ్యూళ్ళ పోస్టుద్వారా పంపబడవు. అసక్తిగల టెండరర్లు సివిల్ ఇంజనీర్‌వారి ఆఫీసు నుండి నిర్ణీతకాలపరిమితిలోగా టెండరు షెడ్యూళ్ళను స్వయంగా హాజరై తీసుకొనవలెను.
5. సీలుపేసిన కవర్లు చీఫ్‌సివిల్ ఇంజనీర్, ఏ.పి.డి.డి. కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్ లాలాపేట, హైదరాబాద్-500040 అను చిరునామాకు పంపవలెను. కవరు పైభాగములో పనిపేరుస్పష్టంగా వ్రాయవలెను.
6. ఏకారణముచూపకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించేహక్కు చీఫ్ సివిల్ ఇంజనీర్, చేర్మన్ మరియు మేనేజింగ్‌డైరెక్టర్ మరియు బోర్డు ఏ.పి.డి.డి. కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్‌చే రిజర్వుచేసుకొనబడినది.

కె. రామకృష్ణారావు

చీఫ్ సివిల్ ఇంజనీర్

1975-76 సిల్వర్ జూబ్లీ సంవత్సర సందర్భంలో

శేఖర్ సోప్ వర్క్సు

1-1-534, గాంధీనగర్, బాకారం, హైద్రాబాద్-500048 ఫోన్: 6?148.

వారు సూపర్ షీల్ డిటర్జెంట్ వినియోగ లాభదాయక పథకంలో

1976 జనవరి మాసానికి ఉచిత బహుమతులను ప్రకటిస్తున్నారు.

ప్రథమ బహుమతి	ద్వితీయ బహుమతి	తృతీయ బహుమతి
న్యూల్యాండ్ స్టీల్ అల్మారా	ఉషా కుట్టు మిషను	హీరో సైకిల్
టి. భద్రయ్య	బి. రామచందర్	ఎమ్. శశిధర్
లాలాపేట, సికిందరాబాద్‌కు మెంబర్‌షిప్ నెం. 3924.	127/ఎస్. ఆర్. టి. అమీర్‌పేట, హైదరాబాద్‌కు మెంబర్‌షిప్ నెం. 7707.	23-5-1148, గౌలిపురా, హైదరాబాద్‌కు మెంబర్‌షిప్ నెం. 1431.
ఏజెంటు, బాలాజీ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్, లాలాపేట.	ఏజెంటు, శ్రీ శ్రీనివాసరావు, అమీర్‌పేట, హైదరాబాద్.	ఏజెంటు, శ్రీ బాలాజీస్టోర్స్, గౌలిపురా, హైదరాబాద్.

డీలర్ల కొరకు బహుమతులు — గోడ గడియారాలు.



జగదంబా జనరల్ స్టోర్, 4-3-661/1. పంజగుట్ట

పి. నాగభూషణం, సైదాబాదు, హైదరాబాదు

ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం రాత్రి 9-30 గంటలకు వివిధ భారతిపై సూపర్ షీల్ డిటర్జెంటువారు సమర్పించే సిరాజనం వినండి.

టి. లింగమూర్తి, కాలిబండా, హైదరాబాదు

శ్రీ బాలాజీ స్టోర్స్ ముషీరాబాదు, హైదరాబాదు

శ్రీ బాలాజీ జనరల్‌స్టోర్స్ గౌలిపురా, హైదరాబాదు

దోమకొండ నారాయణ కామారెడ్డి

ఇనిశెట్టి విఠల్, రామాయంపేట, మెదక్‌జిల్లా

ఇంపోర్ పుల్లయ్య సుభాష్‌రోడ్, సికింద్రాబాద్

జి. బాబులాల్ మెట్టుగూడ

శ్రీ బాలాజీ కిరాణా అండ్ జనరల్ స్టోర్ . లాలాపేట హైదరాబాదు

ధనలక్ష్మి స్టోర్స్ ఈస్ట్‌మారేడ్‌పల్లి సికింద్రాబాద్

బహుమతి సంఖ్య	బహుమతుల సంఖ్య	బహుమతులు	ఒక్కొక్కటి ధర	మొత్తం విలువ	కంజూమర్ మెంబరుషిప్ నెంబరు
4వ	7	ట్రాన్సిస్టర్లు	రు 135.00	రు 945.00	— 1546. 7013. 7008. 6589. 7594. 7927. 1678
5వ	10	అన్నం కుక్కర్‌లు	రు 58.00	రు 580.00	— 3879. 2475. 1533. 2335. 8084. 3575. 3082. 1783. 6104. 4239.
6వ	10	సూట్‌కేసులు	రు 45.00	రు 450.00	— 7236. 8975. 1823. 5504. 3665. 8429. 8503. 2914. 4859. 2905.
7వ	10	భోజన ప్లేట్లు	రు 35.00	రు 350.00	— 7944. 7951. 3872. 7710. 7326. 7080. 2925 2888. 7260. 2823.
8వ	10	స్టీలు గిన్నెలు	రు 30.00	రు 300.00	— 8661. 1611. 6092. 8100. 7458. 9079. 6239. 1744. 5289. 2888.
9వ	10	పూరి టిఫిన్ బాక్స్‌లు	రు 22.00	రు 220.00	— 3404. 2059. 8457. 5512. 2803. 6121. 7150. 6614. 7058. 6892.
10వ	10	సిటి కూజాలు	రు 19.00	రు 190.00	— 4921. 3744. 9386. 9185. 3879. 9693 2034. 6257. 7441. 2184.
11వ	10	లేడీ హ్యాండ్ బ్యాగ్‌లు	రు 16.00	రు 160.00	— 8027. 3745. 9705. 1604. 8709. 2182. 6103. 1545. 4708. 7452.
12వ	10	ఒక జత ప్లాస్టిక్ బకెట్టులు	రు 14.50	రు 145.00	— 5712. 8151. 8407. 3587 3270. 9588. 3061. 1701. 6857. 1895.
13వ	10	టి సెట్లు	రు 11.00	రు 110.00	— 3479. 272. 2855. 3387. 8478. 2844. 1407. 1760. 151.. 3861.



నేడే చూడండి

ఎస్. వి. రంగారావు
వి. ఎస్. వి. రంగారావు
గాంధారావు, కాంచన
ఎల్. విజయలక్ష్మి

సాగర్—హైదరాబాద్

రోజూ 3 ఆటలు:
2.30, 6.00, 9.30

10వ హౌస్ ఫుల్ వారం

గీత్ గాతా చల్
(ఈస్ట్‌మన్ కలర్)
సచిన్, సరిక, మదన్ పురి, పద్మ ఖన్నా
రామకృష్ణ—35ఎం.ఎం
రోజూ 3 ఆటలు: 2.30, 6.30, 9.30

విజయవంతమైన 11వ సంయుక్తవారం!

బాలకృష్ణ నటించిన రామకృష్ణ సినీ స్టూడియోస్ వారి
వేములవాడ భీమకవి
కథ-స్క్రీన్‌ప్లే యన్.టి.రామారావు బి.ఏ. ★ దర్శకత్వం:యోగానంద్

శాంతి
మెయిన్ రోడ్డు, హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ఉర్వశీకళామందిర్	పిక్చర్‌ప్యాలెస్
వరంగల్	విజయవాడ

హనుమాన్—మహబూబ్ నగర్
శ్రీ వేంకటేశ్వర ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 6వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

జయప్రదాల్ ఆర్ట్ పిక్చర్స్ వారి
యవ్వనం కాటేసింది
నిర్మాత దర్శకత్వం
కుమారి రవీంద్రనాధ్ చౌదరి విజయబాపినీడు
లక్ష్మీ ఫిలింస్

ప్రభాత్	మీరా	ప్యారడైజ్
హైదరాబాద్	ఏలూరు, తెనాలి, బాపట్ల	సికింద్రాబాద్

రాజ్	అలంకార్	రాఘవమహల్	వెంకటేశ్వర
వరంగల్	గుంటూరు	ఖమ్మం	కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలో రోజూ ఉ. 11 గంటలనుండి మ. 1 గంట వరకు సా. 4 గంటల నుండి 6 గంటల వరకు పై తరగతులకు కలదు.

నేడే చూడండి

అందరూ బాగుండాలి
నిర్మాత వి.వెంకటేశ్వర్లు

దీపక్	అజంతా
హైదరాబాద్	సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30

ప్రభాత్	లక్ష్మీ
ఖమ్మం	వరంగల్
తిరందాజ్	లక్ష్మీ
కరీంనగర్	మిర్యాలగూడ

విజయవంతమైన
13వ సంయుక్త వారం!

కర్ణ
కలర్

ఎన్. టి. రామారావు, శివాజీ గణేశన్, సావిత్రి, దేవిక.

ప్యాలెస్	సత్యా
కరీంనగర్	ఖమ్మం

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
వినోద—ఖమ్మం
ఎన్.ఎస్.ఎ.వి. రిలీజ్

నేడే చూడండి!
నేడే చూడండి!!

తెనాలి రామకృష్ణ

అంజలి—సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు:
2.15, 6.15, 9.30

శాంతి—హైదరాబాద్

ఆకాశవాణి

మంగళవారం
3-2-1976

హైదరాబాద్-ఎ

ప్రసారము - 1

ఉ. 6.00 వందేమాతరం. 6.02 మంగళధ్వని కార్యక్రమ వివరం 6.10 భక్తిరంజని 6.40 సుభాషితాలు 6.45 పొలంపనులు 6.55 కొత్త పాటలు 7.15 శ్రీ తన్యాదరం 7.30 చిత్రగీతాలు 7.25 పర్యటనలు 8.00 వార్తలు. రాజ్యలక్ష్మి 9.00 వార్తావరణ మూతన ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 రా. రాజలక్ష్మి గానం 12.30 హిందీ పాఠం 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రగీతాలు 1.20 పాడి పంటలు, వార్తావరణ సూచన 1.30 వనితా వాణి 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా. 5.30 ఉ. బా. ఆ సెమ్యుత్తరంగం 5.45 సంగీత సుధ: 6.25 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామసీమలు 6.55 పాటలు 7.15 గ్రామస్తుల వేదిక 7.45 తెలుగు వివరణం 8.00 వాటర్ 8.30 జాతీయ వార్తలు 8.45 మనరాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 9.45 గానం, నాటకం, నృత్యం 10.30 వార్తావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1

ఉ. 6.30 వందేమాతరం. మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వర ఆలా సేకరణ 9.05 హిందూస్తానీ సంగీతం 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ. 1.45 వాద్య సంగీత 2.00 పిల్లగాలి 2.20 పిల్లగాలి 2.30 ఫ్రీ కార్యక్రమం (హిందీ) 5.02 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా. 5.05 విశ్వకల్యాణ్ కి ఉపాసక. 5.25 వాద్య సంగీత 5.35 యువవాణి 8.00 హిందుస్తాని సంగీతం 9.30 నైరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ. 7.00 కార్యక్రమ వివరణ వాద్య సంగీతం 7.05 కర్ణాటక సంగీతం 7.30 కేశవుల కలాపం, 7.50 షరీఫ్ కలామ్ పాడే.

సా. 5.30 ఉర్దూ కార్యక్రమం 6.50 హిందూస్తానీ సంగీతం 7.05 యువతులకు చిత్రగీతాలు, శ్రీరామం

విజయవాడ

ప్రసారము - 1

ఉ. 6.00 వందేమాతరం మంగళం, ప్రసార వివరాలు 6.10 భక్తిరంజని: 6.45 మా కిసాన్ రాజా 6.50 పొలంపనులు 7.15 చిత్ర రసాయన 7.30 ఆయుర్వేదం 7.45 చిత్రతరంగిణి 8.25 కొ తమలు 8.30 ఎమ్. వి. సత్యనారాయణ: వయొలిన్ 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 ఎమ్. వి. సత్యనారాయణరావు: వయొలిన్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్ర తరంగిణి 1.10 వార్తావరణ సూచన 1.20 పసిడి పంటలు 1.30 వనితా వాణి 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా. 5.30 సంగీత శిక్షణ 5.45 హిందీ పాఠం 6.15 స్థానిక ప్రకటనలు 6.20 కార్మికుల 6.30 యువవాణి 7.00 కూర్చిన దరం, వార్తావరణం 7.15 వంటవిధులు 7.45 హైదరాబాద్ వద్ద 8.00 "జడివి"-నాటిక 8.30 వాద్య బృందం 9.45 రాగం, తానం, పల్లవి (హైదరాబాద్ నుండి) 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము - 1

ఉ. 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.05 భక్తిరంజని 6.40 ప్రసార వివరాలు 6.45 మా 8 ముఖ్యాంశ. 7.30 సుబ్బ సంగీతం: 7.45 ఆరాధన

ప్రసారము - 2

మ. 12.05 మధుమంజరి 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 పెంటలైన వ్యవసాయ సమాచార్ 1.10 వార్తావరణ సూచన (1.2 ప్రసారం సమాప్తి మిగతా కార్యక్రమాలు విజయవాడ నుండి)

ప్రసారము - 3

సా. 5.15 స్థా నిక ప్రకటనలు, 5.35 ఆయా కొంతులు 5.30 స్వరమాలిక 10.30 వార్తావరణ సూచన. ప్రసార సమాప్తి.
(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు నుండి)

కడప

ప్రసారము - 1

ఉ. 6.00 వందేమాతరం, 6.02 మంగళాశం, కార్యక్రమ వివరాలు 6.40

Printed by K R Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K R Nandagopal I.M.E.S. Editor Gora Sastry

బొంబాయి ప్రేలిసనాడు రైల్వేయార్డులో సహాయకర్తైలులేదు

సమ్మె స్థావరాన్ని ప్రమాదకరం

అధికారి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ.)
రైల్వేమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా మృతికి కారణమైన బాంబు ప్రేలుడు సంభవించిన 1975 జనవరి 2న సమస్తిపూర్ రైల్వేయార్డులో సహాయకర్తల్లైనట్లు ప్రత్యేకించిన రైల్వే లోకో షెడ్‌లో అన్న దేవేశ తనకు తెలియదని లోకో షెడ్ లా జన పర్యవేక్షణ అధికారంలోనిది కాదు దాన తనకు ఆ సమాచారమేదీ తెలియదని. ఆ సమయంలో సమస్తిపూర్ స్టేషన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీ వందిలాల్ నేడు మిశ్రా కమిషన్ ముందు వాఙ్మూలం ఇచ్చారు.

జార్డియన్ రాష్ట్రంలో మంచుబండలవల్ల ప్రమాదపరిస్థితి

మాస్కో, ఫిబ్రవరి 1 (ఎ. ఎఫ్. పి)
రష్యాలోని జార్డియన్ రాష్ట్రంలో నల్ల సముద్ర సరిహద్దుప్రాంత పర్వతాలనుండి మంచు పెళ్ళలు విరిగిపడుతున్న కారణంగా ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించినట్లు జార్డియన్ రాష్ట్రపత్రిక తెలియజేసింది.

మంచుపెళ్ళలు పడటంవల్ల పలువురు మరణించారు. చాలామంది గాయపడ్డారని ఆ పత్రిక తెలియజేసింది. కొన్ని గ్రామాలలో మూడుమీటర్ల ఎత్తున మంచుపేరుకున్నది. ఆ మంచు ఏ సమయంలో నైనా కరిగి వరదలుగా ప్రవహించే అవకాశం ఉందని ఈ ప్రమాదపరిస్థితిని అరికట్టడానికై అత్యవసర పరిస్థితిని ప్రకటించవలసివచ్చిందని ఆ పత్రిక తెలియజేసింది.

అనుమతి లేకుండా సారా విక్రయిస్తున్న 15 మందికి జుర్మానా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 1

అనుమతి లేకుండా సారా, కల్లు విక్రయించిన నేరానికి గాను 15 మందికి సికింద్రాబాద్ నవన, పరకొండల మెట్రో పాలిటన్ మెజిస్ట్రేటు నేడు ఒక్కొక్కరికి పంచదా నూరు రూపాయల జుర్మానా విధించారు. జుర్మానా కట్టలేని పక్షంలో వారు ఒక నెల జైలుశిక్ష అనుభవించవలసి వస్తుంది. సైఫాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షైక్ ఆదాం, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ జాఫర్ ఈ కేసుల దర్యాప్తు చేశారు.

జాతీయ ఉపాధ్యాయ సంక్షేమనిధి అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (సమాచార్)
1976వ సంవత్సరంలో అత్యుత్తమ సేవ అందజేసిన ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ సంక్షేమనిధి అవార్డులు లభించాయి. వీరు శ్రీ ఎస్. రాజపురోహిత్ (రాజస్థాన్) శ్రీ కె. నారాయణ పానికర్ (కేరళ) శ్రీ ఎన్ రాజారామ్ సెల్వక్కుమార్ (గోవా) 1974 సంవత్సరంలో అవార్డులు పొందారు. కర్నాటక, పాండిచేరిలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు లభించాయి.

పైనాన్సు కార్పొరేషన్ పోటీతో పరిశ్రమలకు బ్యాంకుల నుండి సహాయం

పాలకోల్ సంఘం సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)
రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేందుకు చిన్నతరహా పారిశ్రామిక సంస్థలకు వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకుల నుండి వాయిదాల పద్ధతిపై వడ్డీలలో ఆర్థిక సహాయం లభించే విధంగా ఫైనాన్స్ కార్పొరేషన్ పోటీపడుతూ ఉండే విధంగా సంస్థను చర్చించడం ప్రభుత్వ యోచనకు పరిశ్రమల సమాఖ్య సూచించింది.

18వ వారం

షోలే
(70 ఎం.ఎం. అండ్ స్టీరియోఫోనిక్ సౌండ్
రామకృష్ణ-70ఎం.ఎం.
70ఎం.ఎం. ప్రింట్ ప్రదర్శింపబడుచున్నది
2.00, 6.00, 9.45
మనోహర్ 2.30, 6.00, 9.30.

సన్యాసి
(ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం: శంకర్ జైకిషన్
మనోజ్‌కుమార్, హేమామాలిని, ప్రాణ్, ప్రేమ్‌చోప్రా, అరుణాఇరానీ, ప్రేమ్‌నాథ్
రాయల్—3.00, 6.15, 9.30

అప్సర	నటరాజ
నిజామాబాద్	తాండూరు

నేడే చూడండి
నేడే చూడండి

సి. ఐ. డి.
(పరిక్షలో రిలీజ్ (హిందీ)
దేవానంద్, షకీలా, వహీదా రెహమాన్, జానీవాకర్, మరియు కెహమూద్ మొదలగువారు
జమ్‌రుద్—ఎయిర్ కండిషన్డు
రోజూ 3 ఆటలు: 3.15, 6.15, 9.30

హనుమాన్ ప్రొడక్షన్స్, వరంగల్ వారు సమర్పించు

"ప్రజా రాజ్యం"

2-2-76వ తేదీన మధ్యాహ్నం గం. 3-31 నిమిషములకు ఛాయాగ్రాహకులు హెచ్. అప్పారావుగారి చిత్రీకరణలో ప్రతాపరుద్ర చక్రవర్తి పరిపాలనలో నిర్మించబడిన పాకాల చెరువుపై పరుగులుతీస్తూ పాటను ప్రారంభించి, కన్నులకు కట్టినట్లనిపించే ప్రకృతిలో వికసించిన అతిసుందరమైన పుష్పాలలో గుబాళించే పూలకాననలలో శ్రీ నరసింహారాజు హీరోగా, కుమారి కె. విజయ హీరోయిన్‌గా గెంతులు వేస్తూ నటించనున్న చిత్రం ఈ చిత్రం కోసం కళాప్రపూర్ణ డాక్టర్ దాశరథిగారు రచించిన మధుర గీతాన్ని శ్రీ ఎస్.పి. బాలసుబ్రమణ్యం, శ్రీమతి పి. సుశీలగార్లు సంగీత దర్శకులు శ్రీ బొబ్బిలి బ్రహ్మానందంగారి పర్యవేక్షణలో అతి మధురంగా పాడి వినిపించారు.

యువ నిర్మాత శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు సహనిర్మాతలు, డాక్టర్ బాదం లక్ష్మీనారాయణ, శ్రీ పి. గోపాల్ గారి నిర్మాణంలో ఈ చిత్రానికి శ్రీ బి. ఎస్. ప్రకాశరావుగారు దర్శకత్వం వహించనున్నారు!

నవయుగ ఫిలింస్ డిస్ట్రిబ్యూటరు శ్రీ కుట్ల ప్రసాద్ రావుగారు స్విచ్ ఆన్ చేయనున్నారు!

శ్రీ పోల్నాటి నర్సింగరావు, ఛైర్మన్ ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గారు క్లాప్ కొట్టెదరు. శ్రీ బి. జనార్ధనరెడ్డి, ఛైర్మన్ జిల్లా పరిషద్, వరంగల్ ముఖ్యఅతిధులుగా విచ్చేయుదురు.

శుక్రవారం 6వ తేదీ బ్రహ్మాండమైన విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
6వ తేదీ శుక్రవారం నుండి 8వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు;
ఉ॥ 11-30, 2-30, 6-30, 9-30

సూచన:...మీరా, అప్సర, శోభలలో మొదటి రోజున 4 ఆటలు, మిగతా అన్ని థియేటర్లలో మొదటి రోజున 5 ఆటలు: ఉ. 8.45, 11.30, 2.30, 6.30, 9.30

పల్లవి ఇంటర్నేషనల్
ఇద్దరూ ఇద్దరే
ఈస్ట్‌మన్ కలర్
లక్ష్మీ ఫిలింస్ విడుదల
దర్శకత్వం: వి మధుసూదనరావు
నిర్మాతలు ఎస్.వెంకటరత్నం
కె ముఖర్జీ



వెంకటేశ	మీరా	అంజలి	అప్సర	శోభ
సికింద్రాబాద్ హైదరాబాద్	ఏలూరు, విజయవాడ	సికింద్రాబాద్		

సవిత—వరంగల్ రాఘవమహల్—ఖమ్మం అశోక్— వెంకటేశ్వర మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలో రోజూ ఉ. 11 ... 1 గంట వరకు సా. 4 గంటల నుండి 8 గంటల వరకు పై తరగతులకు కలదు.